దేవుడు గతంలో నానా సంగతులను నానా విధములుగా చేసారు. యేసుక్రీస్తు వచ్చువరకు ఆయన అట్లు చేసారు (ఎఫెసీ 3:1–10). అవన్నియు మానవుని రక్షణ సంకల్పము కొరకు బయలు పరచిన ఆయన చిత్తము. అయితే ఆయన తత్వములో మార్పులేదు. యేసుక్రీస్తు ద్వారా ఆయన బయలు పరచిన రక్షణ సంకల్పములో మార్పు లేదు. ఆయన స్థాపించిన ఏకైక సంఘములో మార్పులేదు. కొత్త నిబంధనలో మార్పులేదు. ఆయన సువార్తలో మార్పు లేదు (రోమా 1:16). సత్యవాక్యములో మార్పు లేదు. (యోహాను 17:17). ఆయన వాక్యమునకు లోబడని యెడల ఆ వాక్య సత్యము తోనే ఆయన తీర్పు తీర్చును. ''నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును, నమ్మనివానికి శిక్ష విధింపబడునని'' ఆయన యిచ్చిన ఆజ్ఞలో మార్పులేదు (మార్కు 16:16). మన దేవుడు మార్పులేనివాడు! యేసుక్రీస్తు ద్వారా ఆయన యిచ్చిన ఆజ్ఞలలో మార్పులేదు! వాటిని మార్చువాడు శాపగ్రస్థుడు (ప్రకటన 22:18–19).

**జేమ్స్ పిల్‌గ్రిమ్**

# దేవుడు చెప్పుచున్నదేమిటి?

## (What is God Telling me?)

***- H to H***



జీవితంలో సమస్యలుద్భవించి నప్పుడు దేవుడు మనతో యేమి చెప్పుచున్నారు? మనం ఎదుర్కొనుచున్న సమస్యలు మనలను కృంగదీస్తాయి లేదా లేవనెత్తుతాయి. సమస్యలను మనం ఎట్లు ఉపయోగించుకోవాలో చాలా మందికి తెలియదు. మనకు సమస్యలు వచ్చినప్పుడు దిగువ అయిదు రీతులుగా వాటిని ఉపయోగించుకోవాలని దేవుడు కోరుచున్నారు.

1. మనలను సరియైన మార్గమున నడిపించుటకు దేవుడు సమస్యలను వినియోగిస్తారు. మనలో కదలిక కలుగజేయుటకు దేవుడు అగ్నిని రాజ బెట్టవచ్చును. సమస్యలు మనలను నూతన మార్గమున నడిపించుటకుపయోగపడును. మన జీవన విధానమును మార్చుటకు ఉపయోగపడును (సామెతలు 20:30).

2. మనలను పరీక్షించుటకు దేవుడు సమస్యల నుపయోగించును. ప్రజలు ఒక్కోసారి టీ పేకెట్ల వలె యుందురు. దానిలో యేమున్నదో తెలిసికొనుటకు వాటిని వేడినీళ్లలో వేయాలి. ఏదైనా సమస్యతో దేవుడు నిన్ను ఎన్నడైన పరీక్షించారా? సమస్యలు నీకేమి బయల పరచుచున్నవి? “నా సహోదరులారా, మీ విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించునని యెరిగి మీరు నానా విధములైన శోధనలలో పడునప్పుడు అది మహానందమని యెంచుకొనుడి'' (యాకోబు 1:2-3).

3. మనలను తప్పుదిద్దుటకు దేవుడు సమస్యలనుపయోగించును. బాధల ద్వారా అపజయముల ద్వారాను మనం కొన్ని పాఠములను నేర్చుకొంటాము. మనం చిన్నగా యున్నప్పుడు పొయ్యిదగ్గరకు వెళ్ళవద్దని వేడిగా యున్న పెనమును ముట్టవద్దని చెప్పి యుంటారు.

అయినా వాటిని ముట్టుకొని పాఠము నేర్చుకొని యుంటాము.

స్నేహము, ప్రేమ, సహవాసములు కోల్పోయినప్పుడు మాత్రమే కొన్నిసార్లు వాటి విలువ మనం తెలిసికొంటాము. "నీవు నీకట్టడలను నాకు బోధించు చున్నావు. నా పెదవులు నీ స్తోత్రమును ఉచ్చరించును. నీ ఆజ్ఞలన్నియు న్యాయములు నీ సత్యవాక్యమును గూర్చి నా నాలుక పాడును. నేను నీ ఉప దేశములను కోరుకొని యున్నాను. నీ చెయ్యి నాకు సహాయమగును గాక" (కీర్తన 119:171-172).

4. మనలను కాపాడుటకు దేవుడు సమస్యలనుపయోగించును. ఒక్కోసారి తెలియకుండగానే సమస్యలు మనకు ఆశీర్వాదములు కావచ్చును. ఏదైనా సీరియస్ హాని జరుగకుండునట్లు సమస్యలు దోహదము కావచ్చును. గత సంవత్సరంలో అనైతిక కార్యమును చేయనందుకు నా మిత్రుడొకడు తన ఉద్యోగము నుండి తీసివేయబడ్డాడు. నిరుద్యోగియయ్యాడు. అది సమస్య అయ్యింది.

అయితే అతని మేనేజరు యొక్క దుష్క్రియవలన అతడు జైలుకు వెళ్లాడు. అతని దుష్క్రియలలో పాలు పుచ్చుకొననందున నా మిత్రుడు నిరుద్యోగి అయినను నిర్ధోషిగా నిలిచాడు. "మీరు నాకు కీడు చేయనుద్దేశించారు. గాని నేటి దినమున జరుగుచున్నట్లు అనగా బహు ప్రజలను బ్రతికించు నట్లుగా అది మేలుకే దేవుడు ఉద్దే శించెను" అని యోసేపు తన అన్నలతో చెప్పెను (ఆది.కా. 50:20).

5. మనలను పరిపూర్ణులుగా చేయుటకు దేవుడుసమస్యలను ఉప యోగించును. సమస్యలను మనం సరిగా ఎదుర్కొంటే అవి మనలను పరిపూర్ణులుగా చేయును. దేవుడు నీ ప్రవర్తన విషయంలో చాలా ఆసక్తి కలిగియున్నారు. దేవునితో నీకు గల సంబంధమును, నీ ప్రవర్తనయు మాత్రమే నిన్ను నిత్యత్వమునకు తీసికొని వెళ్లగలవు. "అంతేకాదు శ్రమ ఓర్పును, ఓర్పు పరీక్షను, పరీక్ష నిరీక్షణను కలుగ జేయునని యెరిగి శ్రమల యందును అతిశయపడుదుము. ఎందుకనగా ఈ నిరీక్షణ మనలను సిగ్గు పరచదు. మనకు అనుగ్రహింపబడిన పరిశుద్ధాత్మ ద్వారా దేవుని ప్రేమ మన హృదయములలో కుమ్మరింప బడియున్నది" (రోమా 5:3-5).


దేవుడు మన జీవితములలో పనిచేయుచున్నారు. దానిని మనం గుర్తించకపోవచ్చును లేదా గ్రహించక పోవచ్చును. అయితే మనం ఆయనకు సహకరించినప్పుడు అది సులభమగును.

– హెచ్ టు హెచ్

# బబులోను హెచ్చరిక

## (Warnings of Babylon)

*- Robert Wheeler*



రాజ్యములకు "అప్పుడు భూషణ మును కల్దీయులకు అతిశ యాస్పదమును మహాత్మ్యమునగు బబులోను దేవుడు పాడుచేసిన సొదొమ గొమొఱ్ఱాల వలె నగును. అది మరెన్నడు నివాసస్థలముగా నుండదు. తరతరములకు దానిలో ఎవడును కాపురముండడు. అరబీయు లలో ఒక్కడైనను అక్కడ తన గుడారము వేయడు. గొఱ్ఱెల కాపరులు తమ మందలను అక్కడ పరుండనియ్యరు. నక్కలు అక్కడ పండుకొనును, గురు పోతులు వారి యిండ్లలో ఉండును. నిప్పుకోళ్ళు అక్కడ నివసించును. కొండమేకలు అక్కడ గంతులు వేయును" (యెష 13:19-21).

బహుశ బబులోను కంటె సుందరమైనది, గొప్పదైనది మరొక పట్టణము లేదు. అది బహు పురాతన మైన పట్టణం, అది బహుశ ఆదికాండ ము 11:9లో చెప్పబడిన బాబెలు పురము కావచ్చును. 'బబులోను' అనగా దేవుని గుమ్మము అని యర్థము. బాబెలు అంటే తారుమారు అని యర్థము. లేఖనము

లలో దాని కున్న ప్రాముఖ్యత అట్టిది.

బబులోను మహాపట్టణాన్ని వర్ణించుటకు మనకు స్థలము చాలదు గాని అది చతురస్రాకారముగ కట్ట బడెను. దానికి నాలుగు ప్రక్కల 325 అడుగుల ఎత్తు, 85 అడుగుల మందము గల గోడలు కట్టబడెను. ఒక్కొక్క గోడ 15 మైళ్ళ పొడవు వుండెను. ఒక్కొక్క గోడలో 15 పెద్ద యిత్తడి గుమ్మము లుండేవి. ప్రతి గుమ్మము నుండి దానికి ఎదురుగా యున్న గోడలోని గుమ్మము వరకు విశాలమైన వీధు లుండేవి. ఈ విధంగా పట్టణమంతా 576 పెద్ద చతురస్ర భాగాలుగా విభజింప బడ్డాయి. వీటి లోపలి స్థలములు తోటలుగా చేయ బడితే, బయట అంచులలో యిండ్లు నిర్మించబడ్డాయి.

నాటి విజ్ఞాన శాస్త్రములోని ప్రతిశాఖ అక్కడే ఆరంభించబడెను. గనుక, తూర్పుదేశపు నాగరికత అంతా, నెలలు, వారములు, సంవత్సరములు సమయము మొదలగు వాటి లెక్క కొరకు బబులోను మహాపట్టణము వైపే చూచేవారు. సూర్య గడియారములను, నీటి గడియారములను ఐగుప్తు బబులోను నుండి తీసుకొని వెళ్ళేది. అది ఎంత ఘనకీర్తి నొందిన పట్టణమంటే అది ఎన్నడు నాశనం కాదని దాని రాజులు ప్రజలు తలంచే వారు గాని, వారు తప్పు! వారు అజాగ్రత్త పరులయ్యారు. పాపభోగాలలో మునిగి పోయి, వారు దేవుని మరచారు. దేవుడు ఈ మహా పట్టణముపై తన తీర్పును ప్రకటించాడు. దేవుడేమైతే శాసించాడో దానిని నెరవేరుస్తాడని బబులోను గూర్చిన హెచ్చరిక మనకు తెలియజేయుచున్నది. దేవుడెంత ఖచ్చితంగా తీర్పు చెప్పాడో అంత ఖచ్చితంగా పూర్తిగా అది నెరవేరింది. అది నాశనము చేయబడ తాదని ప్రవక్తలు ముందుగనే హెచ్చరిక చేసారు, గాని ప్రజలు దానిని ఖాతరు చేయలేదు.

బబులోను మహాపట్టణం నాశనం చేయబడింది. అట్లే నేడు దేవుని మరచి ఆయనకు అవిధేయత చూపుచు జీవించు వారందరు నాశన మవుతారు. గతంలో దేవుడిచ్చిన హెచ్చరికల దృష్ట్యా ఇప్పుడు మనం ఆయునకు లోబడుటకు ప్రోత్సహింప బడాలి. నీవు మరణం, తీర్పు, నాశనములను గూర్చి ఎన్నడైనా ఆలోచించావా? పరలోకానికి నరకానికి గల తారతమ్యాన్ని ఎన్నడైనా గమనించావా? ఒకడు పరలోకాన్ని పోగొట్టుకొంటే, అంతా పోగొట్టు కొన్నట్లే. మరణం వస్తాదని ఆ తరువాత తీర్పు జరుగునని అందరు ఎరిగినదే. అయితే మనం చేసిన పొరబాటు మరణించిన తరువాత తెలిసికొన్నట్లయితే దానిని రైటు చేయడానికి ఒక సమయం యేమి వుండదు. ఎందువల నంటే మరణా నంతరం ఇక వున్నది తీర్పే.

**–రాబర్ట్ ఎమ్. వీలర్**

# క్రొత్త నిబంధన సంఘము
# (The New Testament Church)

*- Charles Burke*



లేఖనములలో వివరించిబడిన క్రొత్త నిబంధన సంఘమును గూర్చిన సమాచారము ఒక ప్రసంగ పట్టిక రూపములో దిగువ సమర్పించబడినది. ప్రభువు సంఘమును గూర్చి బోధించుటకు ఇది ఒక గొప్ప సహాయకారిగా యుండును.

### క్రొత్త నిబంధన పాలన

ప్రవచనములలో (యెషయా 2:2-3)

సిద్ధపాటులో (మత్తయి 16:13-18).

స్థాపనలో (అపొ.కా. 2:1-47)

ఉనికిలో (హెబ్రీ 12:22-29)

దాని గమ్యములో (1 కొరింథీ 15:24-29)

### క్రొత్త నిబంధన సంఘము యొక్క ఆత్మీయ తత్వము:

ఆత్మీయ గృహము (1 తిమోతి 3:15)

ఆత్మీయ మందిరము (ఎఫెసీ 2:19-23).

ఆత్మీయ సమావేశము (హెబ్రీ 12:23)

ఆత్మీయ శరీరము (1 కొరింథీ 12:13)

ఆత్మీయ రాజ్యము (యోహాను

18:36)

**క్రీస్తుకును క్రొత్త నిబంధన సంఘము కును యున్న దైవిక సంబంధము :**

నిర్మాణకుడు (మత్తయి 16:18)

కొనిన వాడు (ఎఫెసీ 5:25; అపొ.కా. 20:20)

దాని శిరస్సు (ఎఫెసీ 5:23)

**సంఘముకును క్రీస్తుకును యున్న దైవిక సంబంధము**

వధువు (ఎఫెసీ 5:22–23)

శరీరము (కొలస్స 1:23)

రాజ్యము (యోహాను 18:36)

మంద (అపొ.కా. 20:28)

దీపస్తంభము (ప్రక1:12–20)

**క్రొత్త నిబంధన సంఘము యొక్క దైవిక నామములు:**

దేవుని సంఘము (1కొరింథీ 1:2)

క్రీస్తు సంఘము (రోమా 16:16)

జ్యేష్టుల సంఘము (హెబ్రీ 12:23)

సంఘము (ఎఫెసీ 3:10)

రాజ్యము (మత్తయి 16:19)

**క్రొత్త నిబంధన సంఘ సభ్యుల యొక్క బైబిలు ప్రకారమైన నామములు :**

క్రైస్తవులు (1 పేతురు 4:16)

దేవుని బిడ్డలు (గలతీ 3:26)

సహోదరులు (గలతీ 6:3)

పరిశుద్ధులు (రోమా 1:7)

శిష్యులు (అపొ.కా. 11:26)

**క్రొత్త నిబంధన సంఘంములో సభ్యుత్వము:**

సువార్త వినాలి (రోమా 10:17)

విశ్వసించాలి (హెబ్రీ 11:6)

మారు మనస్సు పొందాలి (అపొ.కా. 17:30–31)

ఒప్పుకోవాలి (రోమా 8:37)

బాప్తిస్మము పొందాలి (అపొ.కా 2.38)

**క్రొత్త నిబంధన సంఘము యొక్క నిజమైన ఆరాధన**

పాటలు పాడుట (ఎఫెసీ 5:19)

ప్రార్థన చేయుట (అపొ.కా 2:42)

వాక్య పరిచర్య చేయుట (2 తిమోతి 4:1–4)

ప్రభురాత్రి భోజనము నాచరించుట (అపొ.కా. 20:7)

కానుకలిచ్చుట (1కొరింథీ 16:1–2)

**క్రొత్త నిబంధన సంఘము యొక్క పాలన పద్ధతి:**

పెద్దలు (1 తిమోతి 1–7)

పరిచారకులు (1 తిమోతి 3:8–13)

బోధకులు (2 తిమోతి 4:1–5)

ఉపదేశకులు (హెబ్రీ 5:12–14)

సభ్యులు (1 కొరింథీ 2:23–27)



**క్రొత్త నిబంధన సంఘము యొక్క ప్రయోజనము**

సువార్తను చాటుట (మత్తయి 28:18–20)

పునరుద్ధరించుట (గలతీ 6:11)

ఆరాధించుట (మత్తయి 4:10)

పరిచర్య చేయుట (హెబ్రీ 12:28–29)

సేవ చేయుట (గలతీ 6:10)

**క్రొత్త నిబంధన సంఘము యొక్క దైవిక అధికారము**

క్రీస్తు మన రక్షకుడు (లూకా 2:8–13)

క్రీస్తు మన మధ్యవర్తి (1తిమోతి 2:5)

క్రీస్తు మనకు ధర్మ శాస్త్రము నిచ్చినవాడు (మత్తయి 28:18–20)

క్రీస్తు మన పాలకుడు (ఎఫెసీ 1:22–23)

క్రీస్తు మన నేర్పరి (2 కొరింథీ 5:10)

**క్రొత్త నిబంధన దేవుని వలన కలిగినది అది:**

మహిమగలది (ఎఫెసే 5:25–27)

నిర్దోషమైనది (2 పేతురు 2:1–3)

పరిశుద్ధమైనది (గలతీ 6:9)

దోషరహితమైనది (2 పేతురు 3:16–17)

పరిపూర్ణమైనది (యూదా 1:1)

**ముగింపు :**

క్రీస్తు సంఘమును గూర్చిన పై వాస్తవములను గ్రహించుచుండగా ఆయన సంఘము అయిన మనము (ఎఫెసీ 5:23, 30) "ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధ జనమును, దేవుని సొత్తు అయిన ప్రజలమై యున్నామని" గ్రహించు కొందము (1పేతురు 2:9)

**చార్ల్స్ బర్క్**

# క్రీస్తు యేసు యొక్క కధనము

## (The Story of Jesus)

***- Hugh Fulford***

"యేసుక్రీస్తుని దివ్యవార్తన యేది యని మీరడుగరే'' యనే పాటను క్రీస్తుసంఘాలలో మనం తరచు పాడు చుందుము. యేసుక్రీస్తుని దివ్య కధనము 12 అంశములలో క్లుప్తముగా మనం చెప్పుకోవచ్చును. వాటిని మనం ఇప్పుడు ధ్యానించుదాం.

**1. తండ్రియైన దేవునితో ఆయన నిత్యము వున్నవాడు.** క్రీస్తుయేసు ఈ లోకములో అవతరించకముందు వాక్యమైన దేవునిగా తండ్రియైన దేవునితో నిత్యము నుండి యుండెను. తండ్రివలె క్రీస్తుకు ఆది లేదు, అంతము కూడ యుండదు. తండ్రివలె ఆయన దైవత్వము కలిగియుండెను. ''ఆది యందు వాక్యముండెను. వాక్యము దేవుని యొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను. ఆయన ఆది యందు దేవుని యొద్ద యుండెను, సమస్తమును ఆయన మూలముగా కలిగెను. కలిగియున్న దేదియు ఆయన లేకుండా కలుగలేదు" (యోహాను 1: 1–3). " ఆ వాక్యము శరీరధారియై కృపాసత్య సంపూర్ణుడుగా మనమధ్య నివసించెను. తండ్రివలన కలిగిన అద్వితీయ కుమారుని మహిమ వలె మనము ఆయన మహిమను కనుగొంటిమి" (యోహాను 1:14). (1 యోహా 1:1–3; మరియు కొలస్స 1:13–18ని కూడ చదువుము).

**2. ఆయన కన్యకు జన్మించెను :** "ఆరవ నెలలో గబ్రియేలను దేవదూత నజరేతు అను ఊరిలో దావీదు వంశస్థుడైన యోసేపు అను ఒక పురుషునికి ప్రధానము చేయబడిన కన్యక యొద్దకు దేవునిచేత పంప బడెను. ఆ కన్యక పేరు మరియ ఆ దూత లోపలికి వచ్చి ఆమెను చూచి, దయాప్రాప్తురాలా, నీకు శుభము; ప్రభువు నీకు తోడైయున్నాడని చెప్పెను. ఆమె ఈ మాటకు బహుగా తొందరపడి, ఈ శుభవచన మేమిటో యని ఆలోచించుకొనుచుండగా దూత మరియా భయపడకుము, దేవుని వలన నీవు కృప పొందితివి. ఇదిగో నీవు గర్భము ధరించి కుమారుని కని ఆయనకు యేసు అను పేరు పెట్టుదువు. ఆయన గొప్పవాడై సర్వోన్నతుని కుమారుడనబడును. ప్రభువైన దేవుడు ఆయన తండ్రియైన దావీదు సింహాసనమును ఆయన కిచ్చును. ఆయన యాకోబు వంశస్థులను యుగ యుగములు ఏలును, ఆయన

రాజ్యము అంతములేనిదై యుండునని ఆమెతో చెప్పెను. అందుకు మరియ నేను పురుషుని ఎరుగనిదాననే, యిదేలాగు జరుగునని దూతతో అనగా దూత పరిశు ద్ధాత్మ నీమీదికి వచ్చును; సర్వోన్నతుని శక్తి నిన్ను కమ్ముకొనును గనుక పుట్టబోవు శిశువు పరిశుద్ధుడై దేవుని కుమారు డనబడును'' అని చెప్పెను (లూకా 1:25-35).

**3. ఆయన పాప రహిత జీవితము:** ఆయన "సమస్త విషయములలో మనవలే శోధింపబడెను, ఆయన పాపములేని వాడుగా ఉండెను'' (హెబ్రీ 4:15). "ఆయన పాపము చేయ లేదు, ఆయన నోటను ఏ కపటము కనబడలేదు" (1 పేతురు 2:22, యెషయా 53:9).

**4. సాటి లేని ఆయన బోధలు :** ''ఆ మనుష్యుడు మాటలాడినట్లు ఎవడును ఎన్నడును మాటలాడ లేదనిరి" (యోహాను 7:46). యేసు చేసిన బోధలు బహు ఉత్కృష్టమైనవి, మహోన్న తమైనవి, అన్ని బోధలకు మించిన శ్రేష్ఠమైనవి. ప్రజలు పాపముల నుండి ఎట్లు రక్షింపబడాలో, నిత్య పరలోకములో ప్రవేశించుటకు ఎట్లు జీవించాలో ఆయన ప్రజలకు తెలియజేసారు. "ప్రభువా మేమెవరి యొద్దకు వెళ్లుదుము? నీవే నిత్య జీవపు మాటలు గలవాడవు, నీవే దేవుని పరిశుద్ధుడవని మేము విశ్వసించి యెరిగి యున్నామని'' పేతురు పలికెను (యోహాను 6:68).

**5. పాప నివారణ చేయు ఆయన మరణము :** "అయితే దేవుడు మన యెడల తన ప్రేమను వెల్లడి పరచు చున్నాడు; ఎట్లనగా మనమింకను పాపు లమై యుండగానే క్రీస్తు మన కొరకు చనిపోయెను" (రోమా 5:8). "అంతేకాదు మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా మనము దేవుని యందు అతిశయ పడుచున్నాము; ఆయన ద్వారానే మనము ఇప్పుడు సమాధాన స్థితి పొందియు న్నాము" (రోమా 5:11). "ఆయనే మన పాపములకు శాంతికరమై యున్నాడు. మన పాపము లకు మాత్రమేకాదు సర్వలోకమునకు శాంతికరమై యున్నాడు" (1 యోహాను 2:2).

**6. ఘనమైన ఆయన సమాధి:** "యేసు శిష్యుడైయున్న అరిమతయి యోసేపు అను ఒక ధనవంతుడు సాయంకాల మైనప్పుడు వచ్చి పిలాతు నొద్దకు వెళ్లి, యేసు దేహమును తన కిమ్మని అడుగగా, పిలాతు దానిని అతని కప్పగింప నాజ్ఞాపించెను. యోసేపు ఆ దేహమును తీసికొని శుభ్రమైన నారబట్టలతో చుట్టి తాను రాతిలో తొలిపించుకొనిన కొత్త సమాధిలో దానిని ఉంచి సమాధి ద్వారమునకు పెద్దరాయి పొర్లించి వెళ్ళిపోయెను" (మత్తయి 27:57 - 60). "మొదట రాత్రివేళ ఆయన యొద్దకు వచ్చిన నీకోదేము కూడ

బోళముతో కలిపిన అగరు రమారమి నూట యాబది సేర్ల ఎత్తుతెచ్చెను. అంతట వారు యేసు దేహమును ఎత్తుకొని వచ్చి యూదులు పాతిపెట్టు మర్యాద చొప్పున ఆ సుగంధద్రవ్యములు దానికి పూసి బట్టలు చుట్టిరి" (యోహాను 19: 39, 40). ఇదంతయు దైవిక ప్రవచన నెరవేర్పుగా జరిగెను (యెషయా 53:9).

**7. విజయోత్సాహమైన ఆయన పునరుత్థానము :** ఆదివారమున తెల్లవారగనే యేసు సమాధి దగ్గరకు వచ్చిన స్త్రీలతో దేవుని దూత, "ఆయన ఇక్కడలేడు, తాను చెప్పినట్లే ఆయన లేచి యున్నాడు; రండి ప్రభువు పండుకొనిన స్థలమును చూచి త్వరగా వెళ్ళి, ఆయన మృతులలో నుండి లేచి యున్నాడని ఆయన శిష్యులకు తెలియ జేయుడి" అని చెప్పెను (మత్తయి 28:6,7). క్రీస్తు యొక్క మరణము, సమాధి, పునరుత్థానములే సువార్త యొక్క వాస్తవములు. అవన్నియు (పాత నిబంధన) లేఖనముల ప్రకార మున్నట్టివి (1 కొరింథీ 15:1-4).

**8. మహిమ గల ఆయన ఆరోహణము:** "ఈలాగున ప్రభువైన యేసు వారితో (అపొస్తులులతో) మాటలాడిన తరువాత పరలోకమునకు చేర్చుకొనబడి దేవుని కుడిపార్శ్వమున ఆశీనుడాయెను" (మార్కు 16:19). "వారిని ఆశీర్వదించు చుండగా ఆయన వారిలో నుండి ప్రత్యేకింపబడి పరలోక మునకు ఆరోహణుడాయెను" (లూకా 24:51). "ఈ మాటలు చెప్పి, వారు చూచు చుండగా ఆయన ఆరోహణ మాయెను. అప్పుడు వారి కన్నులకు కనబడకుండ ఒక మేఘము ఆయనను కొనిపోయెను" (అపొ.కా. 1:9).

**9. మహిమాన్వితమైన ఆయన కిరీటధారణ :** "రాత్రి కలిగిన దర్శనము లను నేనింక చూచుచుండగా, ఆకాశ మేఘారూఢుడై మనుష్య కుమారుని పోలిన యొకడు వచ్చి, ఆ మహావృద్ధు డగు వాని సన్నిధి ప్రవేశించి ఆయన సముఖమునకు తేబడెను. సకల జనులును, రాష్ట్రములును, ఆయా భాషలు మాటలాడు వారును ఆయనను సేవించునట్లు ప్రభుత్వ మును మహిమయు, ఆధిపత్యమును ఆయన కీయబడెను. ఆయన ప్రభుత్వము శాశ్వతమైనది, అదెన్నటికిని తొలగి పోదు, ఆయన రాజ్యము ఎప్పుడును లయము కాదు" (దానియేలు 7:13,14). యేసుప్రభువు యొక్క ఆరోహణము, రాజ్యాధిష్టానము మనోహరముగా ముందుగానే చిత్రీకరించబడిన ప్రవచనము యిది! ఆయన రాజ్యమైన సంఘము ప్రతిష్ఠిం పబడిన దినమందు అపొ. పేతురు ఇట్లు ప్రకటించాడు: "మీరు సిలువ వేసిన ఈ యేసునే దేవుడు ప్రభువు గాను, క్రీస్తుగాను నియ మించెను. ఇది ఇశ్రాయేలు వంశ

మంతయు రూఢిగా తెలిసికొనవలెనని చెప్పెను" (అపొ.కా. 2:36).

**10. నిలుచుచుయున్న ఆయన విజ్ఞాపన :** "నీతిమంతులుగా తీర్చు వాడు దేవుడే. శిక్ష విధించువాడెవడు? చనిపోయిన క్రీస్తుయేసే. అంతేకాదు మృతులలో నుండి లేచిన వాడును దేవుని కుడిపార్శ్వమున ఉన్నవాడును మన కొరకు విజ్ఞాపనము చేయు వాడును ఆయనే" (రోమా 8:34). "ఈయన తన ద్వారా దేవుని యొద్దకు వచ్చువారి పక్షమున విజ్ఞాపనము చేయుటకు నిరంతరము జీవించు చున్నాడు గనుక వారిని సంపూర్ణముగా రక్షించుటకు శక్తిమంతుడై యున్నాడు" (హెబ్రీ 7:25).

**11. వాగ్ధానము చేయుబడిన ఆయన రెండవ రాకడ** ఆయన పరమున కారోహణముగుచుండగా దూతలు, "గలిలయ మనుష్యులారా, మీరెందుకు నిలిచి ఆకాశము వైపు చూచుచున్నారు? మీ యొద్ద నుండి పరలోకమునకు చేర్చుకొనబడిన యీ యేసే ఏ రీతిగా పరలోకమునకు వెళ్ళుట మీరు చూచితిరో ఆ రీతిగానే ఆయన తిరిగి వచ్చునని వారితో (అపొస్తలులతో) చెప్పెను'' (అపొ.కా. 1:11). "ఆర్భాటముతోను, ప్రధాన దూత శబ్ధముతోను దేవుని బూరతోను పరలోకము నుండి ప్రభువు దిగి వచ్చును. క్రీస్తు నందుండి మృతులైన వారు మొదట లేతురు. ఆ మీదట సజీవులమై నిలిచి యుండు మనము వారితో కూడ ప్రభువును ఎదుర్కొను టకు ఆకాశమండలమునకు మేఘము ల మీద కొనిపోబడుదుము. కాగా మనము సదాకాలము ప్రభువుతో కూడ ఉందు ము" (1థెస్స4:16,17).


**12. నీతిగల ఆయన తీర్పు :** "తన మహిమతో మనుష్య కుమారుడును, ఆయనతో కూడ సమస్త దూతలును వచ్చునప్పుడు ఆయన తన మహిమగల సింహాసనము మీద ఆసీనుడై యుండును. అప్పుడు సమస్త జనులు ఆయన యెదుట పోగుచేయ బడుదురు: గొల్లవాడు మేకల నుండి గొర్రెలను వేరుపరచునట్లు ఆయన వారిని వేరుపరచి తన కుడివైపున గొర్రెలను, ఎడమవైపున మేకలను నిలువ బెట్టును.... వీరు నిత్య శిక్షకు, నీతిమంతులు నిత్య జీవమునకు పోవుదురు" (మత్తయి 25:31-46). దేవుడు "తాను నియమించిన మనుష్యుని చేత భూలోకమునకు తీర్పు తీర్చబోయెడి యొక దినమును నిర్ణయించి యున్నాడు. మృతులలో నుండి ఆయనను లేపినందున దీని నమ్ముటకు అందరికి ఆధారము కలుగజేసి యున్నాడు'' (అపొ.కా. 17:31). ప్రతి క్రైస్తవుడు క్రీస్తు యొక్క వాడబారని ప్రేమను, దీవెనలను తెలిసికొని యితరులకు చాటాలి,

**-హ్యూ ఫుల్ఫర్డ్**

# క్రీస్తు యొక్క జననము,

## (The Birth of Jesus Christ)

***- James Pilgrim***



యేసుక్రీస్తు జననమును గూర్చిన సంగతులను మనము తెలిసికొనుట చాల ప్రాముఖ్యము. అది మన ఆత్మల రక్షణకు నిత్యజీవానికి సంబంధించిన సంఘటన.

**నిజానికి యేసుక్రీస్తు ఈ లోకములో జన్మించక ముందునుండి జీవించుచున్న వాడు.** "ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను" అని ఆది.కా. 1:1 చెప్పుచున్నది. ఇక్కడ దేవుడు అను పదముకు ఆదిమ హెబ్రీభాషలో ఎలోహిమ్ అను పదము వాడబడెను. ఎలోహిమ్ ఒక బహు వచనము. దానిలో తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్ముడు ఇమిడి యుండి ఒకే దేవుడై యున్నారు. యోహాను సువార్త 1:1-3లో దీనిని మనము చూడ గలము. "ఆది యందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను. ఆయన ఆదియందు దేవుని యొద్ద ఉండెను. సమస్తమును ఆయన మూలముగా కలిగెను. కలిగియున్న దేదియు ఆయన లేకుండా కలుగలేదు.



ఆయన అదృశ్య దేవుని స్వరూపియై సర్వసృష్టికి ఆది సంభూతుడై యున్నాడు. ఏలయనగా ఆకాశమందున్నవియు, భూమియందున్నవియు, సర్వమును ఆయనయందు సృజింపబడెను. సర్వమును ఆయన ద్వారాను, ఆయనను బట్టియు సృజింప బడెను'' (కొలస్స 1:15-17). “లోకము పుట్టకమునుపు నీ యొద్ద నాకు ఏ మహిమయుండెనో ఆ మహిమతో నన్ను ఇప్పుడు మహిమ పరచుము” అని యేసు ప్రార్ధించారు (యోహాను 17:5). అబ్రాహాము పుట్టక మునుపే నేనున్నానని ఆయన యూదు లకు చెప్పెను గాని వారు గ్రహించుకొన లేక పోయిరి (యెహాను 8:58, ఫిలిప్పీ 2:6, హెబ్రీ 1:3 కూడా చదువుము).

**రెండవదిగా సృష్టికర్త ఈ లోకములో జన్మించెను.** ఆదాము హవ్వలు పాపముచేయగా దేవుడు సాతానుతో, “మరియు నీకును స్త్రీకిని, నీ సంతానము నకును ఆమె సంతానము నకును వైరము కలుగ జేసెదను. అది నిన్ను తలమీద కొట్టును, నీవు దానిని మడిమె మీద కొట్టుదవని” దేవుడు చెప్పెను (ఆది. కా. 3:15). సాతాను తలచితుక గొట్టుటకు యేసు ఈ లోక ఃమునకు రావలసి వచ్చెను. అందువలన ఒక కన్యక గర్భము ద్వారా ఆయన ఈ లోకమందు జన్మించెను. అట్లు జరుగునని 700 సంవత్సరములకు ముందే యెషయా ప్రవచించాడు. “ఆలకించుడి కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలను పేరు పెట్టును'' (యెషయా 7:14). “ఏల యనగా మనకు కుమారుడు అను గ్రహింపబడెను.

ఆయన భుజము మీద రాజ్యభార ముండును. ఆశ్చర్య కరుడు, ఆలోచనకర్త, బలవంతుడైన దేవుడు, నిత్యుడగుతండ్రి, సమాధాన కర్తయగు అధిపతియని ఆయనకు పేరు పెట్టబడును'' అని యెషయా మరల ప్రవచించాడు (యెషయా 9:6). కన్యయైన మరియ యొద్దకు దేవుని దూతయగు గబ్రియేలు వచ్చి "మరియా భయపడకుము, నీవు దేవుని వలన కృప పొందితివి. నీవు గర్భము ధరించి కుమారునికని ఆయనకు యేసు అను పేరు పెట్టుదువు" అని చెప్పెను (లూకా 1:26-35).

**మూడవదిగా యేసు యొక్క జననము** ప్రవచనముల ప్రకారం సంభవించెను (లూకా 2:6-20; మత్తయి 1:16-25). ఈ వచనముల ద్వారా దిగువ సంగతులను గమనించ గలరు. యేసు జన్మించెను (మత్తయి 1:18; 25, లూకా 2:7). ఆయన కన్యకు జన్మించెను (మత్తయి 1:23, 25; లూకా 1:34). ఆమె పేరు మరియ (మత్తయి 1:18). ప్రవచన ముల ప్రకారము ఆయన జన్మించెను (మత్తయి 1:22). ఆయన కుమారుడు (మత్తయి 1:25, లూకా 2:7, మత్తయి 2:11-15; హోషేయ 11:1). దావీదు పట్టణమైన యూదా బెత్లెహేము లో ఆయన జన్మించెను (లూకా 2:4, 11,15, మీకా 5:2). ఆయన పశువుల తొట్టెలో పరుండబెట్ట బడెను (లూకా 2:7). ఆయన మరియ యొక్క ప్రథమ సంతానము (లూకా 2:7). చెప్పబడిన రీతిగానే ఆయనకు యేసు అను పేరు పెట్టబడెను (లూకా 1:3; మత్తయి 1:21). యేసు ఇమ్మానుయేలు అనగా దేవుడు మనకు తోడై యున్నాడు (మత్తయి 1:23)). యోసేపు ఆయన 'తండ్రి' యని భావించబడెను. గాని నిజానికి దేవుడు ఆయన తండ్రి (లూకా 1:35, మత్తయి 1:18, 28). రాజైన హేరోదు కాలములో ఆయన జన్మించెను (మత్తయి 2:1). ఆయన జన్మించిన సంవత్సరము, మాసము, తేదీ తెలియజేయబడలేదు. మత శాఖలు చేసే క్రీస్తు జన్మదినము మాత్రము అదికాదు!

**నాల్గవదిగా యేసు యొక్క జననము గొర్రెల కాపరులకు, దూత ద్వారా ముందు తెలియజేయబడెను (లూకా 2:8-15).** తన ప్రజలను వారి పాపముల నుండి రక్షించుటకు యేసు జన్మించెను (లూకా 2:11, మత్తయి 1:21). అనేక వందల సంవత్సరములకు ముందు నుండే చేయబడిన ప్రవచన ముల నెరవేర్పే ఆయన జననము.

**ఐదవదిగా కన్యకు జన్మించిన ఈ కుమారుడు పలు విధములుగా మనకు వర్ణించబడెను.** ఆయన యేసు అని, ఇమ్మాను యేలు అని పిలువ బడెను (మత్తయి 1:21-25, యెషయా 7:14, 1తిమోతి 3:16). ఆయన సర్వోన్నతుని కుమారుడు (లూకా 1:32) దేవుని కుమారుడు(హోషేయా 1:1,6,11,

మత్తయి 1:15). మనుష్య కుమారుడు (మత్తయి11:19). అల్ఫా, ఓమేగ (ప్రక 1:8). క్రీస్తు (మత్తయి 2:4). జీవవాక్యము (యోహాను 1:1-3, 1యోహాను 1:1, 5:7). దేవుని గొర్రెపిల్ల (యోహాను 1:29, ప్రకటన 5:6, 12, 13) మంచి గొర్రెల కాపరి (1 పేతురు 5:4, యోహాను 10:14). రక్షకుడు (లూకా 2:11), ప్రభువు, అభిషిక్తుడు- మెస్సీయ (యోహాను 1:41), నజరేయుడు (మత్తయి 2:23), ఆశ్చర్యకరుడు, ఆలోచనకర్త, బలవంతుడైన దేవుడు (యెషయా 9:6), విమోచన కర్త (రోమా 11:26; 3:24; ఎఫెసీ 1:17; యెషయా 59:20). యేసే మార్గము, సత్యము, జీవము (యోహాను 14:6).

**ఆరవదిగా యేసు జ్ఞానమందును, వయస్సునందును, మనుష్యుల దయయందును, దేవుని దయయందును పెరిగారు (లూకా 2:52).** ఆయన ప్రవక్త (అపొ.కా. 2:22, 23, 7:37). యాజకుడు (హెబ్రీ 2:17; 3:1; 4:14), రాజు (అపొ.కా. 18:9; 19:19; ప్రక17:14, 19:16). యేసే మనకు తీర్పుతీర్చును (2 తిమో 4:1; అపొ.కా. 17:30,31), క్రీస్తు మన పాపముల నిమిత్తము తన పరిశుద్ధ రక్తాన్ని చిందించారు (మత్తయి 26 : 26 - 29). ఆయన ప్రజలను వారి పాపము నుండి రక్షించుటకు జన్మించారు (లూకా 2:11, 2 పేతురు 3:9). ఆయన దుష్టులచేత సిలువ వేయబడి చంపించబడినను, యిష్టపూర్వకము గానే ఆయన తన ప్రాణమును నర్పించారు (యోహాను 10:15-18; 15:3). ఆయన మృతులలో నుండి తిరిగిలేచుట ద్వారా దేవుని కుమారుడుగా మహిమా ప్రభావములతో నిరూపించబడెను (రోమా 1:4; 1 కొరింథీ 15:1-22).


యేసు మరియు గర్భములో యుండగానే యోహాను తన తల్లియైన ఏలీసబెతు గర్భములో గంతులు వేసెను (లూకా 1:39-41). యేసుక్రీస్తును గూర్చిన వార్త వినిన వారందరు గంతులు వేయవచ్చును. అది మహాసంతోష కరమైన సువర్త మానము. క్రైస్తవులు కానివారు యేసు దేవుని కుమారుడని నమ్మాలి (యోహాను 8:24; అపొ.కా. 8:37), తమ పాపముల విషయమై మారుమనస్సు పొందాలి, బాప్తిస్మము పొందాలి (అపొ.కా. 2:38). అప్పుడు వారు క్రీస్తుసంఘముతో చేర్చబడుదురు (గలతీ 3:26,27). రక్షింపబడినవారు మరణ పర్యంతము నమ్మకముగా జీవించాలి. అప్పుడు వారికి నిత్యజీవ కిరీటము లభించును (ప్రక 2:10). బాలుడైన యేసును చూడడానికి తూర్పు దేశము నుండి వెళ్లిన జ్ఞానుల వలె యుండుము. ఎంత వ్యయ ప్రయాసముల కైనా ఓర్చి ఆయనను కనుగొని, ఆజ్ఞలకు లోబడి, ఆయన నారాధిస్తూ యుండుము!!

**-జేమ్స్ పిల్ గ్రిమ్**

# యేసు ప్రజలను ఆశ్చర్య పరచును

## (Jesus Surprises People)

***- H to H***



"అతడు తృణీకరింపబడిన వాడును ఆయెను. మనుష్యుల వలన విసర్జింప బడిన వాడును వ్యసనా క్రాంతుడు గాను వ్యాధి ననుభవించిన వాడుగాను మనుష్యులు చూడనొల్లని వానిగాను ఉండెను. అతడు తృణీకరింప బడినవాడు గనుక మనమతని ఎన్నిక చేయకపోతిమి" (యెషయా 3:2).

దేవుని కుమారుడు గొప్ప ఆర్భాటముతో ఈలోకములో ప్రవేశించు నని అందరు తలంచారు. మనుష్యుల యెదుట కాదు గాని ఆయన దేవుని యెదుట పెరిగారు. సులభము గా పెరికి వేయగల లేత మొక్క వలె ఆయన పెరిగారు. లేదా ఎండకు ఎండి పోవుననే రీతిగా ఆయన పెరిగారు. ఎవ్విధ మైన ఆర్భాటము లేకుండా ఆయన పెరిగారు. ఆయన సాధారణముగానే పెరిగి నందున యూదులు ఆయనను ఎన్నిక చేయలేదు. ఆయన రూపురేఖలు యెషయా 53లో మనకు వర్ణించ బడినవి.

తన్నుతాను తగ్గించుకొని మనుష్య రూపిగా ఈలోకములో అవతరించి నందున ఆయన ఎన్నిక లేనివాడాయెను (ఫిలిప్పీ 2:5-8). ఆయన తన్నుతానే రిక్తునిగా జేసికొని అవతరించారు. ఆయన ఈ లోకములో ఉద్భవించిన రీతి, ఆయన ప్రవర్తన వగయిరాలు యూదులు ఎదురుచూచే మెస్సీయతో వారికి సరి

పోలేదు; అందువలన వారాయనను పరిగణించ నేలేదు. ఆయన ఉద్ఘాటన గంభీరము గాను, ఘనమైనదిగాను ఉ ండునని వారు తలంచారు. ఆయన దావీదు కుమారుడై లోకములోని ఘనులైన వారికి కలుగు పేరు కలిగి యుండునని తలంచారు (2 సమూ7 : 9). ఇంత ఘనతవహించని కుటుం బములో నుండి యేసు ఉద్భ వించు నాటికి వారికేమియును లేదు. ఆయనకు తండ్రిగా యున్న యోసేపు బీదవాడైన వడ్రంగివాడు. ఆయన మిత్రులందరు ఇంచుమించు జాలరులే. యెషయా చెప్పినట్లు ఆయన ఎండిన భూమిలో మొలిచిన మొక్క వలె యుండెను. గలిలయలోని కడుబీద కుటుంబములో ఆయన జన్మించారు. మరియు ఫలానా ఊరి నుండి మంచిదే దైనా రాగలదా? అనే ఊరిలో నజరేతులో ఆయన పెరిగారు (యోహాను 1:46).

ఆయన అసాధారణమైన అందము గలవాడై యుండునని అందరు తలంచారు. ఆయన ముఖము ఆకారము కనువిందు గలదియై గుండె కొట్టుకొన జేయునని ఊహించు కొన్నారు. మోషే జన్మించినప్పుడతడు అందగాడు (నిర్గమ 2:2). దావీదు కూడ రూపసియే (1 సమూయేలు 16:12) గాని మన ప్రభువులో అట్టిది చెప్పుకొన దగినది యేమీలేదు. అయితే ఆయన వికలాంగుడు కాదు, అంగహీనుడు కాదు. గాని ఆకారములో విశేష మేమియు లేదు, నరావతారమెత్తిన దేవునిలో ఇవన్నీ ఊహజనితములే.

ఆయన జీవితమంతా సరదాగా సంతోషంగా కొనసాగునని తలంచుట జరిగినది. మనుష్య కుమారులనుభవించు భోగభాగ్యాలను ఆయన అనుభవించునని తలంచారు. అది అట్లుంటే ఆయన వ్యసనా క్రాంతుడు గాను వ్యాధిననుభ వించిన వాడుగాను దర్శనమిచ్చారు (యెషయా 53:3). ఆయన ఆఖరి దృశ్యము దు:ఖ కరము మాత్రమేకాదు ఆయన జీవిత మంతయు ఎక్కువ మట్టుకు లేమిలోనే గడిపారు (మత్తయి 8:20). దాతలు ఇచ్చిన ద్రవ్యము పై ఆయన జీవించెను, తలవాల్చుటకైనను ఆయనకు స్థలము లేకుండెను, పాపాత్ములు ఆయనకు వ్యతిరేకముగా చేసిన తిరస్కా మంతయు ఓర్చుకొని జీవించెను (హెబ్రీ 12:3). ఆయన నవ్వినట్లు ఎక్కడా చదువము గాని ఆయన యేడ్చినట్లు మనకు తెలియుసు (యోహాను 11:35). దుఃఖము ఆయన సమీప బంధువు ఏలయనగా యితరుల దుఃఖములో ఆయన పాలుపంచు కొనెను, వారి యెడల సానుభూతి కలిగి యుండెను. రూపాంతరములో సహా తన మరణ మును గూర్చి చర్చించెను, ఆయన విజయములో యెరూషలే మును గూర్చి ప్రలాపించెను, ఆశ్చర్యపరచే యేసు!

–హెచ్ టు హెచ్

# క్రీస్తు మనకొక మార్గము నిచ్చెను

## (Christ Left a Pathway)

***- Keith Mosher Sr.***



అపోస్తలుడైన పేతురు ఇట్లు వ్రాసాడు: "ఆయన జగత్తు పునాది వేయబడకముందే నియమింపబడెను గాని తన్ను మృతులలోనుండి లేపి తనకు మహిమనిచ్చిన దేవుని యెడల తన ద్వారా విశ్వాసులైన మీ నిమిత్తము కడవరి కాలముల యందు ఆయన ప్రత్యక్ష పరచబడెను. కాగా మీ విశ్వాసమును నిరీక్షణయు దేవుని యందు ఉంచబడి యున్నది. మీరు క్షయ బీజము నుండిగాక శాశ్వతమగు జీవము గల దేవుని వాక్యమూలముగా పుట్టింపబడిన వారు గనుక నిష్కపటమైన సహోదర ప్రేమ కలుగునట్లు మీరు సత్యమునకు విధేయులగుట చేత మీ మనస్సులను పవిత్రపరచుకొనిన వారై యుండి యొకని నొకడు హృదయపూర్వకము గాను మిక్కటముగాను ప్రేమించుడి. ఏలయనగా సర్వశరీరులు గడ్డిని పోలిన వారు. వారి అందమంతయు గడ్డి పువ్వువలె ఉన్నది. గడ్డి ఎండును దాని పువ్వును రాలును, అయితే ప్రభువు వాక్యము ఎల్లప్పుడును నిలుచును. మీకు ప్రకటింపబడిన సువార్త యీ వాక్యమే" (1పేతురు 1:21-24). మనలను రక్షించుటకే యేసు ప్రభువు వచ్చెను. ఆయన యొక్క లక్షణములను మనము అలవరచుకొనవలెను (లూకా 17:10; 1 పేతురు 2:21). యేసు యొక్క అంతరంగ లక్షణములను మనము అనుకరించాలి.

**మొదటిగా యేసు క్రీస్తు వినయముగలవాడు.** "నా అంతట నేనే ఏమియు చేయలేను. నేను వినునట్లుగా తీర్పుతీర్చు చున్నాను. నన్ను పంపిన వాని చిత్తము ప్రకారమే చేయగోరుదును, కాని నా యిష్టప్రకారము చేయగోరను గనుక నా తీర్పు న్యాయమైనది" యని ఆయన చెప్పెను (యోహాను 5:30). అట్టి స్వభావము కలిసియుండుటయే క్రైస్తవుని ధ్యేయమై యుండాలి (ఫిలిప్పీ 2:5-8). దేవుని వాక్యమును బట్టియు క్రీస్తు అట్లు అనుకరించెను. "మనమందరము ముసుకులేని ముఖముతో ప్రభువుయొక్క మహిమను అద్దమువలె ప్రతిఫలింప జేయుచు మహిమ నుండి అధిక మహిమ పొందుచు ప్రభువగు ఆత్మ చేత ఆ పోలికగానే మార్చబడుచున్నాము" (2 కొరింథీ 3:18).

ఇట్టి వినయత్వమును పౌలు స్వీకరించిన వాడై "పరిశుద్ధులందరిలో అత్యల్పుడనైన నాకు ఈ కృప అనుగ్రహించెను" అని వ్రాసాడు (ఎఫెసీ 3:8). జ్ఞానియైన సొలొమోను "యెహోవా యందు భయభక్తులు కలిగి యుండుట వినయమునకు ప్రతిఫలము" అని చెప్పాడు (సామెతలు 22:4).

**రెండదిగా యేసు ప్రభువు నిస్వార్ధ హృదయుడు.** ఏ విషయములోను ఆయన స్వార్ధపరత్వము ప్రదర్శించలేదు. భౌతిక సంగతులను ఆయన ఎన్నడు కాంక్షించలేదు. సరిగదా ఆయనకున్న దేదో అది యిచ్చేసారు (అపొ.కా. 20:35). మన ప్రభువు యొక్క నిస్వార్ధ లక్షణము దాన్ని ఇచ్చుటలో మనము జీవించబడితిమి. "ఇయ్యుడి అప్పుడు మీకియ్యబడును. అణచి, కుదిలించి దిగజారునట్లు నిండు కొలతను మనుష్యులు మీ ఒడిలో కొలుతురు. మీరు ఏ కొలతతో కొలుతురో ఆ కొలతతోనే మీకు మరల కొలువబడునని" ఆయన చెప్పారు (లూకా 6:38).

నిజానికి కొరింథులోని సంఘానికి పౌలు ఇట్లు హెచ్చరిక చేసాడు. "సణుగుకొనకయు, బలవంతముగా కాకయు, ప్రతివాడును తన హృదయములో నిశ్చయించుకొనిన ప్రకారము ఇయ్యవలెను. దేవుడు ఉత్సాహముగా ఇచ్చువానిని ప్రేమించును. మరియు అన్నిటియందును ఎల్లప్పుడును మీలో మీరు సర్వసమృద్ధిగలవారై ఉత్తమమైన ప్రతికార్యము చేయుటకు మీ యెడల సమస్త విధములైన కృపను విస్తరించగలడు" (2కొరింథీ 9:7-8). క్రీస్తు అనుచరులలో ఎవడును స్వార్ధపరుడగా యుండకూడదు.

**మూడవదిగా యేసు జాలిగల వాడు.** "యేసు వచ్చి ఆ గొప్ప జన సమూహమును చూచి వారు కాపరి లేని గొర్రెలవలె యున్నందున వారిమీద కనికరపడి, వారికి అనేక సంగతులు బోధింపసాగెను" (మార్కు 6:34). ఇట్టి అంతరంగ స్వభావము లేకుండా ఎవడు

క్రైస్తువుడుగా యుండనేరడు. “సమస్తమైన ద్వేషము, కోపము, క్రోధము, అల్లరి, దూషణ, సకలమైన దుష్టత్వము మీరు విసర్జించుడి ఒకని యెడల ఒకడు దయగలిగి కరుణా హృదయులై క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకరినొకరు క్షమించుడి” (ఎఫెసీ 4:31-32).

**నాల్గవదిగా యేసు అంతరంగిక ఆనందమును ప్రదర్శించారు.** ఆయనను వెంబడించు వారందరికీ ఆయనయేమి ఈయగలడో ఆయన ఎరిగిన వాడై యుండెను. “దొంగ దొంగతనమును హత్యను నాశనమున చేయుటకు వచ్చునుగాని మరిదేనికిని రాడు. గొర్రెలకు జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని‘‘ యేసు నిశ్చయముగా చెప్పెను (యోహాను 10:10). “మన సంతోషము పరిపూర్ణమవుటకై మేమీ సంగతులను వ్రాయుచున్నాము” అని చెబుతు యోహాను తనమొదటి పత్రికలో వ్రాసాడు (1 యోహాను 1:4).

**అయిదవదిగా యేసు ప్రభువు గొప్ప అంతరంగ ప్రేమను కనబరచారు.** “మనము దేవుని ప్రేమించితిమని కాదు. తానే మనలను ప్రేమించి మన పాపములకు ప్రాయశ్చిత్తమై యుండుటకు తన కుమారుని పంపెను. ఇందులో ప్రేమ యున్నది. ప్రియులారా దేవుడు మనలను ఈలాగు ప్రేమింపగా మనమొకని నొకడు ప్రేమింప బద్ధులమై యున్నాము” (1 యోహాను 4:10-11). మరల “ఆయనే మొదట మనలను ప్రేమించెను గనుక మనము ప్రేమించుచున్నాము’’ అని అతడు వ్రాసెను (1యోహాను 4:19). “ఎవడైనను నేను దేవుని ప్రేమించు చున్నానని చెప్పి తన సహోదరుని ద్వేషించిన యెడల అతడు అబద్ధికుడ గును; తాను చూచిన తన సహోదరుని ప్రేమింపని వాడు తాను చూడలేని దేవుని ప్రేమింపలేడు. దేవుని ప్రేమించు వాడు తన సహోదరుని కూడా ప్రేమించ వలెనను ఆజ్ఞను మనమాయ వలన పొంది యున్నాము’’ (1 యోహాను 4:20-21).

క్రీస్తు యొక్క లక్షణములను బట్టి మన అంతరంగ పురుషుడు అనుదినము నూతన పరచబడుచున్నాడు (2 కొరింథీ 4:16). యేసుక్రీస్తు యొక్క లక్షణములను గ్రహించుకొని వాటిని మన దైనందిన జీవితములో అలవరచుకొనుటయే మన ధ్యేయమై యుండాలి. వాటిని క్రియా రూపముగా ప్రదర్శించాలి.

**– కీత్ మోషెర్**

# ఆయన సిలువ వేయబడకముందు రాత్రి

## (The night before the crucifixon)

*- Victor Eskew*

1కొరింథీ 11:23వ వచనమును మనము అనేక సార్లు చదివియుంటాము గాని, దానిలో మాటలు నన్ను అకట్టుకొనినవి. ప్రభువు రాత్రి భోజన ప్రతిష్ఠాపనము గూర్చి అపొ.పౌలు కోరింథులో యున్న సంఘమునకు వ్రాయుచు "నేను మీకు అప్పగించిన దానిని ప్రభువు వలన పొందితిని. ప్రభువైన యేసు తాను అప్పగించబడిన రాత్రి యొుక్క రొట్టెను ఎత్తుకొని కృతజ్ఞాతాస్తులు చెల్లించి...." అని చెప్పారు. ఈ లేఖన భాగము చదువు చుండగా ఆయన అప్పగింపబడిన రాత్రి యనే మాటలు నన్ను ఆలోచింప జేసినవి. మన ప్రభువు సిలువ వేయబడక ముందు రాత్రి అనేక సంగతులు జరిగినవి. వాటిని ఆలోచింతుము.

**మొదటిగా ఆయన అప్పగింపబడిన రాత్రి గురించి పౌలు యొుక్క వివరణను గమనించుదాము.** ఆ రాత్రి యూదా ఇస్కరియోతు అను నతడు క్రీస్తు యొుక్క అపోస్తులుడు అప్పటి వరకు మిత్రుడేగాని అతడు మన ప్రభువును ప్రధాన యాజకులకు ముప్పది వెండి నాణెముల కొరకు అప్పగించేసాడు (మత్తయి 24:14-16). యేసు మిగతా అపోస్తులలను ఒక మేడ గదిలో పస్కాను ఆచరించుచుండగా యూదా అక్కడ నుండి వెడలిపోయి, యూదుల పెద్దలయొద్దకు వెళ్లి యేసు యొుక్క ఆచూకిని వారికి తెలియచేసాడు. అతడు వారిని యేసు పట్టుకొనడానికి తొడుకొని వచ్చాడు. ఆయన ఇంకను మాటలాడు చుండగా 12 మందిలో ఒకడగు యూదా వచ్చెను. అతనితో కూడా బహుజన సమూహము కత్తులు, గుదియలు పట్టుకొని ప్రధాన యాజకుల యొద్దనుండియు, ప్రజల పెద్దల యొద్ద నుండియు వచ్చెను. ఆయనను అప్పగించువాడు నేనెవరిని ముద్దు పెట్టుకుందునో ఆయనే యేసు ఆయనను పట్టుకొనుడనియు వారికి గురుతు చెప్పెను (మత్తయి 26:46-49).

యూదా ఇస్కరియోతుయొుక్క ప్రవర్తన సిగ్గుకరమైనది. దూరాశతో నిండియున్న తన హృదయము వలన నిరపరాదియైన తన ప్రభువునే అప్పగించేసాడు. నేను నమ్ముకొనిన నా హితుడు నా ఇంట భోజనము చేసివాడు నన్ను తన్నుటకై తన మడమనెత్తెను అని

కీర్తనలు 41:9లో వ్రాయబడియున్నది.

**రెండదిగా సిలువ వేయబడక ముందు రాత్రి ప్రగాఢ దుఃఖభరితమైన రాత్రి.** జనసమూహముతో యూదా రాకముందు గెత్సెమనే వనములో యేసు బహుదుఃఖములోను బాధతోను నిండి యుండెను. "అంతట యేసు గెత్సెమనే అనబడిన చోటుకు వచ్చి నేను అక్కడికి వెళ్ళి ప్రార్ధన చేసి వచ్చు వరకు మీరిక్కడ కూర్చుండుడని శిష్యులతో చెప్పి పేతురును జెబెదయి ఇద్దరు కుమారులును వెంట పెట్టుకొని పోయి దుఃఖపడుటకును, చింతాక్రాంతుడగుటకును మొదలు పెట్టెను. అప్పుడు యేసు మరణమగునంతగా నా ప్రాణము బహుదుఃఖములో మునిగియున్నది." అని చెప్పెను (మత్తయి 26:36-38). తానేమి అనుభవించబోవుచున్నాడో యేసు యెరిగియుండెను. సిలువ వేయబడుటలో యున్న ఘోర అవమానమును, బాధను ఆయనకు తెలియును. తాను భరింపబోవుచున్న పాప భారమును ఆయన యెరిగి యుండెను. ఇదంతయు ఆయన హృదయమును భారభరితము చేసెను. ఆయన మనవలె మనుష్యుడే. మనందరివలె ఆయన బాధలను భవించెను గాని, పాపము లేకుండా యుండెను (హెబ్రి 4:15).

**మూడవదిగా ఆయన అప్పగింపబడిన రాత్రి ప్రార్ధన రాత్రి.** ఆంతరంగిక క్షోభను ఎట్లు ఎదుర్కోవాలో యేసు యెరిగి యుండెను. దానిని ఆయన తన పరలోక తండ్రికి అప్పగించాడు. "అంతట ఆయన కొంత దూరము వెళ్ళి, సాగిలపడి నాతండ్రీ – సాధ్యమైతే ఈ గిన్నె నా యొద్దనుండి తొలగిపోనిమ్ము, అయినను నా యిష్టప్రకారం కాదు. నీ చిత్త ప్రకారమే కానిమ్ము అని ప్రార్ధించెను" (మత్తయి 26:39). ఇదే ప్రార్ధనను ఆయన మూడుసార్లు చేసాడు. అది తీవ్రమైన ప్రార్ధన. నిష్కల్మష హృదయ ప్రార్ధన. ఆయన కోరికను తండ్రికి తెలియ చేయుటకు వెనుకాడలేదు. అయినను దేవుని చిత్తానికే తన్నుతాను అప్పగించుకొన్నారు. ఆయన మనః పూర్వకంగా విశ్వాసముతో ప్రార్ధించారు. ప్రార్ధన ముగించిన తరువాత ఆయన ఆత్మలో నిరాశ చెందినట్లు యెక్కడా చదువము. తన ప్రార్ధన జీవితంలో యేసు ఎన్నడూ తడబడలేదు. సంశయించలేదు. పరలోక తండ్రి యేమి చేసిన మేలుకే చేయునని ఆయన యెరుగును.

**నాల్గవదిగా అది బంధింపబడే రాత్రి.** ఇస్కరియోతు యూదా తనతో తీసుకొని వచ్చిన జనసమూహము ఒకే ఒక్క ఉద్దేశ్యముతో వచ్చారు. వారాయనను బంధించి ఆ రాత్రిలోనే ఆయనపై తీర్పు తీర్చవలెనని యున్నారు. "వారి దగ్గరకు వచ్చి ఆయన మీదపడి ఆయనను పట్టుకొనిరి'' (మత్తయి 26:50). అధికారులు ఒక వ్యక్తి మీద ఇట్లు పడుటలో వారి ఉద్దేశ్యమేమిటో

మనము గ్రహించుకోగలము. వారు తమ బలాన్ని ప్రయోగింపబూనుకొన్నారు. అంతరంగికంగా వారు బలహీనులే. వారియొక్క రాజకీయ శక్తికి అడ్డుతగిలే వానిని యెట్లు తొలగించుకోవాలో వారికి బాగుగా తెలియును.

**ఐదవదిగా యేసు అప్పగింపబడిన రాత్రి ఆయన శిష్యులు పారిపోయే రాత్రి ఆయెను.** "అప్పుడు శిష్యులందరు ఆయనను విడిచి పారిపోయిరి యని మత్తయి 26:56లో వ్రాయబడి యున్నది. శిష్యులు ఆయనతో మూడు సంవత్సర ములకు పైగా సన్నిహితముగా మెలిగిరి. వారాయన బోధనలను, పనులను, అద్భుతములను వ్యక్తిగతంగా గమనించిరి. ఆయన వారందరిని ప్రేమించు చున్నట్లు నిరూపించారు. ఆయన మెస్సయా యని వారు కూడా అంగీకరించారు. ఆయనే సజీవుడగు దేవుని కుమారుడని పేతురు బహిరంగంగా ఒప్పుకున్నాడు కూడా. అయినను కథ అడ్డం తిరిగినప్పుడు ఈ శిష్యులు తమ్మును తాము రక్షింప కొనగోరిరి. ధైర్యము ప్రదర్శింపలేక పోయిరి. వారు నిలబడాలని, ఎదురించాలని కోరిన ఆతీవ్ర వత్తిడిని తట్టుకొనలేక పోయిరి, పారిపోయిరి.

**ఆరవదిగా అది అన్యాయపు రాత్రిగా మారెను.** యేసును పట్టుకొనిన వారు యూదుల ప్రధాన యాజకుని యొద్దకును, శాస్త్రులయొద్దకు తీసు కొనిపోగా వారందరు అక్రమంగా ప్రవర్తించిరి. ఆయనకు వెనువెంటనే తీర్పు జరుగునట్లు వారందరు యూదుల అనేక చట్టములనుల్లంఘించిరి. ఆయనపై అబద్ధ సాక్షులను కూడా నిలబెట్టిరి. తానే దేవుని కుమారుడని యేసుయొప్పుకొనగా యూదుల పెద్దలందరు దానిని విని గగ్గోలు పెట్టిరి. ఆ మాట విని "ప్రధాన యాజకుడు తన వస్త్రము చింపుకొని వీడు దేవదూషము చేసెను, మనకు సాక్షులతో పనియేమి? ఇదిగో ఈ దూషణ మీరు ఇప్పుడు విన్నారు. మీకేమితోచుచున్నదని అడిగెను. అందుకు వారు వీడు మరణమునకు పాత్రుడనిరి (మత్తయి 26:65-66).

యూదులు తమ నిర్ణయాన్ని తెలిపారు. యేసు చనిపోవాలి గనుక వారు పిలాతుయొక్క సమ్మతిని పొందితే చాలు. ఆయనను చంపేద్దామను కున్నారు. చట్టము న్యాయము, రుజువులు ఇంక యేమి అక్కర్లేదు. వారి లక్ష్యము ఒక్కటే ఆయనను ఈ రాత్రే నాశనము చేసేయాలి.

**ఏడవదిగా అది నిద్రలేమి రాత్రి.** ఈ రాత్రియంతయు యేసు నిద్రపోనే లేదు. యూదులు ఆయనను ఒక చోట నుండి మరొక చోటకు తరలిస్తూనే యున్నారు. దానికి తోడు రోమా సైనికులు ఆయనను ఘోరంగా హింసించారు. తెల్లవారేసరికి యేసు బహుగా అలసిసొలసి పోయారు. ఆయన కొంత

దూరవైనను తన సిలువ ఎట్లుమోయగలిగెనో ఆశ్చర్యమే.

**ఎనిమిదవగా అది ప్రవచనముల నెరవేర్చు రాత్రి.** యేసు యొక్క మరణమును గూర్చి పాత నిబంధన ప్రవక్తలు ముందుగానే ప్రవచించారు. సరిగదా ఆయనను యెరుషలేములో సిలువ వేయుదురని యేసు తన శిష్యులకు ముందే చెప్పారు. ఆ రాత్రి ప్రవచనము వెంబడి, ప్రవచనము నెరవేరిన రాత్రి! అయితే ధర్మశాస్త్ర పండితులు గ్రహించ గలియుంటే అదంతయూ ప్రవచనము నెరవేర్చని తెలిసికొని యుందురు. గాని ఆ రాత్రి వారు అంధులయ్యారు. వారి యొక్క జ్ఞానమంతయు, గ్రహింపు నంతయు, యేసు యెడల వారికున్న ద్వేషము వలన మూత బడిపోయెను. లేఖనములు నన్ను గూర్చి సాక్ష్యమిచ్చు చున్నవి. గనుక లేఖనములను పరిశో ధించుడి అని యేసు వారికి బోధించారు. ఆయన మాటలను పరీక్షించే కోరిక వారికేమీ లేదు. వారి నిర్లక్ష్యమువలన లేఖనముల నెరవేర్పు ఆగిపోలేదు.

ఆహా! ఎట్టి రాత్రియో! మానవ చరిత్రలో బహు అంధకారమయమైన రాత్రి అది. అయితే రక్షణార్థమే దేవుని సంకల్పము నెరవేరుచున్న రాత్రియది. ఈ లోకపాపముల కొరకై దేవుని గొఱ్ఱెపిల్ల బలియగుటకు సిద్ధముగా యున్న రాత్రి యది! అయితే యేసు మరణించిన తరువాత ఆదివారమున అంధకార మంతయూ వెలుగు మయమాయెను. యేసు మరణాన్ని సమాధిని జయించి విజేయుడై తిరిగి లేచాడు! తన పునరుత్థానము ద్వారా సాతాను యొక్క తలను చితుకగొట్టారు. నాటి నుండి ఇక రాత్రి లేనేలేదు. ఈ లోకమునకు వెలుగైన యేసు ప్రభువు ఆయనను వెంబడించు హృదయాల్లో అత్యంత తేజోమయముగా ప్రకాశించుచున్నారు. ఆయన యొద్దకు వచ్చిన వారందరు, తమ ఆత్మలకు విశ్రాంతి పొందుచున్నారు (మత్తయి 11:28-30).

**- విక్టర్ ఎస్సు**



# ఆరాధన యొక్క అర్థము

## (The Meaning of worship)

*- J.C. Choate*



బైబిలులో వాడబడిన ఆరాధన యను పదమునకు పరిచర్య చేయుట, స్తుతించుట, ఘనపరుచుట పరిశుద్ధ తను ఆపాదించుట యని అర్థము. అది అర్థ రహితముగా యుండాలంటే ఆరాధనా మూర్తి ఆదేశించిన విధముగా జ్ఞానము గలవాడు అయాక్రియలను చేయాలి.

**పరిచర్య ద్వారా మనము ఆరాధింతుము :** పరిచర్య అను మాటకు సేవచేయుట, విధేయత కలిగి యుండుట, పనిచేయుట, కొని యాడుట, అను భావములున్నవి. దేవుని బిడ్డయైన వాడు సేవకుడని బైబిలు చిత్రీకరించుచున్నది. ప్రభువు అతని యజమాని. పౌలు తానొక దాసుడనని పదేపదే చెప్పుకొన్నాడు. "యేసుక్రీస్తు దాసుడను, అపొస్తలుడుగా నుండుటకు పిలువబడినవాడునైన పౌలు" అని రోమా 1:1లో తన్ను గూర్చి పరిచయం చేసికొన్నాడు. పేతురు, యాకోబులు కూడా తమ్మును గూర్చి అట్లే చెప్పుకొన్నారు (2 పేతురు 1:1; యాకోబు 1:1). అట్లనుటలో వారి యొక్క ఉద్దేశ్యం యేమిటి? ఇప్పుడు వారు ప్రభువును సేవించు చున్నామని వారి భావన; తమ సమస్తాన్ని ఆయనకు సమర్పించారు. మనం కూడ అట్లే చేయాలి. పౌలు ఇట్లు

హెచ్చరించాడు. "ఇప్పుడు పాపము నుండి విమోచింపబడి దేవునికి దాసులైనందున పరిశుద్ధత కలుగుటయే మీకు ఫలము. దాని అంతము నిత్యజీవము" (రోమా 6:22).

దేవుడు కోరు సేవ ఎట్టిదో ఎరుగు నిమిత్తము ఇప్పుడు కొన్ని లేఖన భాగములను గమనించుదము: "యూదుల కుట్రల వలన నాకు శోధనలు సంభవించినను, కన్నీళ్లు విడుచుచు పూర్ణమైన వినయ భావముతో నేనేలాగున ప్రభువును సేవించు చుంటినో మీకే తెలియును" (అపొ.కా. 20:19). "మీకున్న మేలైనవి దూషణ పాలు కానియ్యకుడి. దేవుని రాజ్యము భోజనమును పానమును కాదుగాని నీతియు సమాధానమును, పరిశుద్ధాత్మ యందలి ఆనందమునై యున్నది. ఈ విషయము నందు క్రీస్తు దాసుడైన వాడు దేవునికి ఇష్టుడును మనుష్యుల దృష్టికి యోగ్యుడై యున్నాడు. కాబట్టి సమాధానమును పరస్పర క్షేమాభివృద్ధి యు కలుగజేయువాటినే ఆసక్తితో అనుసరింతము" (రోమా 14:16 – 19). "ఆసక్తి విషయములో మాంద్యులు కాక ఆత్మయందు తీవ్రతగలవారై ప్రభువును సేవించుడి" (రోమా 12:11).

**మన పరిచర్యను గూర్చి పౌలు ఇట్లు చెప్పుచున్నాడు:** "కాబట్టి సహోదరులారా పరిశుద్ధమును దేవునికి అనుకూలమైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బతిమాలు కొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది" (రోమా 12:1). "మనుష్యులకు చేసినట్టు గాక ప్రభువుకు చేసినట్లే యిష్టపూర్వకముగా చేయుడి" (ఎఫెసీ 6:7). తుయతైరలోని సంఘముతో ప్రభువు ఇట్లు చెప్పారు: "నీ క్రియలను, నీప్రేమను, నీ విశ్వాసమును, నీ పరిచర్యను, నీ సహనమును నేనెరుగుదును. నీ మొదటి క్రియలకన్న నీ కడపటి క్రియలు మరి యెక్కువైనవని నేనెరుగుదును" (ప్రకటన 2:19). ఆరాధన పరిచర్యను గూర్చి తరుచు మనం చెప్పుకొంటాము. యిది కరక్టే, ఏలయనగా మనం దేవుని సేవ చేయుచున్నాము. ఇంకొకమాటలో మన జీవితాలు దేవుని సేవలో వాడబడుచున్నవి. ఈరీతిగా మనం ఆయనను ఆరాధించుచున్నాము. మనం ఆయనను సేవించకుండా, ఆదివారముననే గాని, మరి ఎప్పుడైన గాని ఎట్లు ఆరాధించగలము?

**2. మనము ప్రభువును స్తుతించుట ద్వారా ఆయనను ఆరాధింతుము :** పౌలు సీలాలు చెరసాలలో వేయబడినప్పుడు "మధ్య రాత్రివేళ పౌలును సీలయు దేవునికి ప్రార్థించుచు కీర్తనలు పాడుచుండిరి; ఖయిదీలు వినుచుండిరి" (అపొ.కా. 16 :25). మనము ఆయన మహిమకు కీర్తి కలుగజేయవలెనని దేవుడు క్రీస్తునందు మనలను తన

స్వాస్థ్యముగా ఏర్పరచె నని పౌలు ఎఫెసీ 1:12లో చెప్పి యున్నాడు. "కాబట్టి ఆయనద్వారా మనము దేవునికి ఎల్లప్పుడు స్తుతియాగము చేయుదము, అనగా ఆయన నామమును ఒప్పు కొనుచు జిహ్వాఫలము అర్పించుదము" (హెబ్రీ 13:15), "నశించిపోవు సువర్ణము అగ్నిపరీక్ష వలన శద్ధపరచబడు చున్నదిగదా? దానికంటె అమూల్యమైన మీ విశ్వాసము ఈ శోధనలతో పరీక్షకు నిలిచినదై యేసుక్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీకు మెప్పును ఘనతయు కలుగుటకు కారణమగును" అని పేతురు చెప్పు చున్నాడు (1 పేతురు 1:7). "ఒకడు బోధించిన యెడల దైవోక్తులను బోధించు నట్టు బోధింపవలెను, ఒకడు ఉపచార ము చేసిన యెడల దేవుడనుగ్రహించు సామర్థ్యమును పొంది చేయవలెను. ఇందువలన దేవుడు అన్నిటిలోను యేసుక్రీస్తు ద్వారా మహిమ పరచ బడును. యుగయుగములు మహిమయు ప్రభావమును ఆయనకుండును గాక, ఆమేన్" (1పేతురు 4:11).

మనం అన్ని విషయములలో క్రియలలో గాని, మాటలలో గాని దేవుని మహిమ పరచవలెను. మరీ ముఖ్యముగా ప్రభువు దినమున ఆయనను ఆరాధించు టకు కూడినప్పుడు, ప్రభువును స్తుతించు టకు కూడుకొందుము. వాక్యపఠనము, ప్రార్థన, పాటలు, కానుకలు ద్వారా మనం ఆయనను కొనియాడుదుము.

**3. మనం ఆయనను ఘన పరుచుట ద్వారా ఆయనను అరాధిం తుము:** యేసు ఇట్లు చెప్పారు "తండ్రిని ఘనపరచునట్లుగా అందరు కుమారుని మనపరచవలెనని తీర్పు తీర్చుటకు సర్వాధికారము కుమారునికి అప్పగించి యున్నాడు. కుమారుని ఘనపరచని వాడు తండ్రిని ఘనపరచడు" (యోహాను 5:23). "సకల యుగముల లోను రాజై యుండి, అక్షయుడును, అదృశ్యుడునగు అద్వితీయ దేవునికి మనతయు, మహిమయు యుగయుగములు కలు గును గాక, ఆమెన్" (1 తిమో 1:17).

మనలను రక్షించినవాడు ప్రభువే, దీవించువాడును ఆయనే. శ్రేష్టమైన జీవితమును గూర్చి ఆయన మనకు నిరీక్షణ యిచ్చును. గనుక ప్రభువుకే మనము ఘనత నీయాలి.

**4. మనం ఆయనను మహిమ పరచుట ద్వారా ప్రభువును ఆరా ధింతుము :** మహిమ పరుచుట అంటే ఘన పరుచుట, కీర్తించుట, కొనియా డుట, ఆరాధన యొక్క అర్థమే యిది. ఇందు విషయమై కొన్ని లేఖనములను గమనించుదము: మన ప్రభువైన యేసు క్రీస్తు తండ్రియైన దేవుని మహిమ పరచు నిమిత్తము, క్రీస్తుయేసు చిత్త ప్రకారము ఒకనితో ఒకడు మనస్సు కలిగినవారై యుండు నిమిత్తము ఓర్పు నకును ఆదరణకును కర్తయగు దేవుడు మీకు అనుగ్రహించును గాక!" (రోమా 15:6).

“మీరు మీ సొత్తుకారు, విలువ పెట్టి కొనబడినవారు గనుక మీ దేహముతో దేవుని మహిమపరచుడి” (1 కొరింథీ 6:20). “ఎవడైనను క్రైస్తవుడై నందుకు బాధ అనుభవించిన యెడల అతడు సిగ్గు పడక ఆపేరును బట్టియే దేవుని మహిమ పరచవలెను” (1పేతురు 4:16).

దేవునివైపే మన జీవితం సూచిస్తు యుండాలి. ఆయనను హెచ్చించాలి, ఘనపరచాలి. ఆయన నామమును హెచ్చిస్తూ మహిమ పరచాలి. ఆయనతో పోలిస్తే మనం ఎందుకు పనికిరాము. ప్రతి ఆదివారము సంఘముగా కూడు కొను నప్పుడు మన దృష్టి, మనస్సు అంతా ఆయన వైపే కేంద్రీకృతమై యుండాలి. ఆరాధన అంతటిలోను ఆయనను మహిమపరచాలి.

**5. భయభక్తులు ప్రదర్శించుట ద్వారా మనం ప్రభువును ఆరాధింతుము:** దేవుడు మన సృష్టి కర్త, క్రీస్తు మన రక్షకుడు. మనం ఆయనను గౌర వించాలి. ఆయన మాటలకు లోబడాలి. ఆయన యెదుట మనం తగ్గించుకోవాలి. ఆయన యెదుట భయముతో కూడిన భక్తి కలిగి యుండాలి. “ఆయన నామము పరిశు ద్ధమైనది, పూజింప తగినది” యని కీర్తనకారుడు ఎప్పుడో చెప్పి యున్నాడు (కీర్తన 111:9). అందువలన మనము నిశ్చలమైన రాజ్యమును పొంది దైవ కృప కలిగియుందము. ఆ కృప కలిగి వినయ భయభక్తులతో దేవునికి ప్రీతి కరమైన సేవచేయుదము ఏలయనగా మన దేవుడు దహించు అగ్నియై యున్నాడు” (హెబ్రీ 12:28).

మనం దేవుని ప్రేమించి, తగ్గిం చుకొని, కృతజ్ఞతతో ఆయనకు లోబడి నప్పుడే మన హృదయమును ఆయన ఎదుట కుమ్మరించగలము. ఆయనను ఆరాధించి కీర్తించగలము మరియు మాట చేతగాని, క్రియచేతగాని మీరేమి చేసినను ప్రభువైన యేసు ద్వారా తండ్రి యైన దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచు సమస్తమును ఆయన పేరట చేయుడి” (కొలస్స 3:17).

కొందరు అలవాటును బట్టియే ఆరాధనకు వెళ్లుదురు. అలవాటు ప్రకారము ఆరాధన క్రియలు చేయుదురు గాని నిజానికి ఆరాధించరు. అట్లుగాక మనం ఆరాధన చేయునప్పుడెల్లా నిష్కపట ముగా, మనస్ఫూర్తిగా, శుద్ధహృదయ ముతో ఆరాధింతము. గ్రహించుకొని ఆరాధింతము. తద్వారా ఆశీర్వదించ బడుదము గాక!

**–జె.సి. చోట్**



# ఆత్మతో ఆరాధించుట అనగానేమి?

# (What Does it mean to worship in Spirit??)

***- Ben Phillips***



పితరులు, ఇశ్రాయేలు జనాంగము, క్రొత్త నిబంధన సంఘము పరమందలి దేవదూతలు అందరు లేఖనములలో దేవునికి ఆరాధన చేయుచున్నట్లు చిత్రీకరించబడిరి. ఎందువలన? ఏలయనగా దేవుడు ఆరాధనీయుడు (ద్వితీ 6:4-5; కీర్తన 113). ఆయన ఒక్కడు మాత్రమే ఆరాధింపబడువాడు. దేవుని యొక్క గొప్ప మహాత్మ్యమును బట్టి ఆయన సృష్టమైన మనము భయభక్తులతో ఆరాధించవలెను (యెషయా 6:1-6; నిర్గమ 15:11; కీర్తన 148:1-14).

యాకోబు బావి దగ్గర యేసు సమరయ స్త్రీతో మాట్లాడుచు దేవుడు కోరు ఆరాధన యెట్టిదో తెలియజేసాడు. "అయితే యార్థముగా ఆరాధించువారు ఆత్మతోను, సత్యముతోను తండ్రిని ఆరాధించు కాలము వచ్చుచున్నది. అది ఇప్పుడును వచ్చేయున్నది; తన్ను ఆరాధించు వారు అట్టివారే కావలెనని తండ్రి కోరుచున్నాడు. దేవుడు ఆత్మ గనుక ఆయను ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధించవలెను'' (యోహాను 4:23-24). ఆరాధనమూర్తి దేవుడే (మత్తయి 4:10). ఆరాధింప వలసిన విధానము సత్యము (యోహాను 17:17). ఆరాధన యొక్క హృదయము, మనస్సు ఆత్మయైయున్నది.

**దేవుని యొక్క ఆత్మయా? మానవుని ఆత్మయా?** భౌతిక లోకముతో దేవునికి



స్వభావమును ధరించు కొనును (1 పేతురు 3:21; రోమా 6:1–4). మానవుని యొక్క హృదయములో, మనస్సులో అతని ఆత్మ క్రీస్తు యొక్క సారూప్యములోనికి నూతనముగా మార్చబడును (రోమా 12:12, గలతీ 2:20; 1 పేతురు 4:1–2).

గల సంబంధము ఆత్మీయము. దేవుడు ఆత్మయై యున్నారు. యేసును గూర్చి చెబుతు పౌలు "ఆయన సశరీరుడుగా ప్రత్యక్షమాయెనని" చెప్పాడు. (1 తిమోతి 3:16). యేసు పరిపూర్ణ దేవుడు. ఆయన నిత్యత్వము నుండియు వాక్య రూపమున యున్నవాడు (యోహాను 1:1–2). మానవుని పాపము నుండి విమోచించుటకుగాను ఆయన శరీరధారి యాయెను (యోహాను 1:14; హెబ్రీ 10:5; ఫిలిప్పీ 2:5–8). గనుక ఆయన ఇమ్మానుయేలు ఆయెను. అనగా దేవుడు మనతో యుండెను (మత్తయి 1:23).

మానవజాతి అయితే మొదటి నుండి శరీరము ధరించిన ఆత్మయై యుండిరి (ఆది.కా. 2:7). శరీరమునుండి ఆత్మవేరై పోయినప్పుడు మరణము సంభవించును (యాకోబు 2:26; ప్రసంగి 12:7). ఒకడు బాప్తిస్మము పొందినప్పుడు శరీరమాలిన్యము కడిగి వేయబడదు గాని అతని ఆత్మనూతన

అందువలన యేసు తన తండ్రియొక్క స్వభావమును బట్టి (ఆత్మ) శరీరము ధరించిన ఆత్మలైన మానవులందరు అంతరంగ స్వాభావమును (ఆత్మను) బట్టి ఆరాధించాలని కోరుచున్నారు. "ఆత్మ మూలముగాను. నీటి మూలముగాను'' సంభవించు నూతన జన్మను నీ కొదేము గ్రహించలేక పోయాడు (యోహాను 3:1–2). తిరిగి జన్మించిన మానవుని ఆత్మ ద్వారా చేయబడిన ఆరాధనయే అంగీకార యోగ్యమైనది. (1 కొరింథీ 2:13; 1 పేతురు 1:22–23).

**నిర్మల హృదయముతో ఆయన సన్నిధికి రావలెను.** సమరయ స్త్రీతో యేసు సంభాషించును. ఆయన రాజ్యములో అంగీకారయోగ్యమైన ఆరాధనకు స్థలముతో సంబంధముండదు అని తెలియజేసారు. అది గెరిజీయుగాని, యెరూషలేముగాని కాదు. గాని దేవుని బయల్పాటైన సత్యమునుబట్టి ఉద్భవించు స్తుతియై యున్నది. అంగీకరమైన ఆరాధన



పరచలేదు. ఆయన నామమును స్తుతించుటకు బదులు, దేవ దూషణ చేయుచుండిరి.

రోమా 1,2 అధ్యాయములు మానవ జాతి ఎల్లప్పుడు ఆరాధించును అని చెప్పుచున్నది. అది హృదయ పూర్వకముగా మనఃపూర్వకముగా ఆత్మయైన దేవుని ఆరాధించుటయైయుండును, లేదా ఏదో ఒక విగ్రహాన్ని ఆరాధించుటయైనా యుండును.

శరీరము ద్వారా ఉద్భవించినను అది దేవుని వాక్యమును బట్టి యుండును.

యోహాను 4:23-24కు సమానాంతరముగా యున్న బోధ మనకు యెహోషువా 24:14లో యున్నది. "కాబట్టి మీరు యెహోవా యందు భయ భక్తులుగలవారై ఆయనను నిష్కపట ముగాను, సత్యముగాను సేవించుచు మీ పితరులునది అద్దరిని ఐగుప్తులో సేవించిన దేవతలను తొలగ ద్రోసి యెహోవానే సేవించుడి''. దీనిని యెహోషువా 24:13 మరింత విపులీకరించుచున్నది. "అలాగైతే మీ మధ్యనున్న అన్యదేవతలను తొలగద్రోసి ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా తట్టు మీ హృదయమును త్రిప్పుకొనుడి''. విగ్రహారాధనలు చేసి యూదులును పాపులైయుండిరి (రోమా 2:17-22). వారి హృదయము, మనస్సు దేవుని నుండి తొలగిపోయినందున కలిగిన ఫలిత మేమిటి? యూదులు దేవుని మహిమ


**ముగింపు :** ఆత్మతో ఆరాధిం చుట యనగా ఒకని హృదయము మనస్సు భయభక్తులతో, స్తుతులతో, నిష్కల్మష హృదయ ముతో దేవుని కొనియాడుట యగును. క్రీస్తులో యున్నవారు ప్రభువు నందు ఆనందించుటకు అన్ని తరుణము లను కలిగి యున్నారు (ఫిలిప్పీ 4:4). "కాబట్టి ఆయన ద్వారా మనము దేవునికి ఎల్లప్పుడు స్తుతి యాగము చేయుదుము అనగా ఆయన నామమును ఒప్పుకొనుచు జిహ్వాఫలము అర్పించుదుము" (హెబ్రీ 13:15). పరిశుద్ధులందరు యదార్థ హృదయముతో వినయ భయభక్తులతో దేవుని ఆరాధించుదుముగాక! వేషధారణ, గర్వము అహంకారముతో కాదు! (మత్తయి 6:1-1; మార్కు 7:6-7, లూకా 18:9-14).

**-బెన్ ఫిలిప్స్**

# సత్యముతో ఆరాధించుట యనగానేమి?

# (What does it mean to worship in Truth?)

***- Hank Lawrence***



ఇప్పుడొక ప్రాముఖ్య ప్రశ్నను గమనింతుము. మనము ఆరాధనకు ఎందుకు వెళ్లుచున్నాము? అనేకులు అనేక రీతులుగా దీనికి జవాబిస్తారు. ప్రజలు చెప్పిన వివిధ కారణాలను మనం ప్రక్కన పెడదాం. సత్యము వివిధ రకాలుగా యుండుననే భావాన్ని ప్రక్కన పెడదాం. సత్యము ఎప్పుడు సత్యమే. అది అనేక రకములుగా యుండదు. నీ సత్యము, నా సత్యము అస్సలు ఉండదు. బహుళముగా యున్నది సత్యము కాదు. అది ఒకని యభిప్రాయము మాత్రమే. గనుక సత్యముతో ఆరాధించుట యనగా యేమిటి? ఆ సత్యాన్ని నేడు మనము తెలుసుకొనగలమా?

సమరయ స్త్రీతో మాట్లాడుచూ యేసు "అమ్మా! ఒక కాలము వచ్చు చున్నది ఆ కాలమందు ఈ పర్వతము మీదనైనను యెరూషలేము లోనైనను మీరు తండ్రిని ఆరాధింపరు, నా మాట నమ్ముము. మీరు మీకు తెలియని దానిని ఆరాధించు వారు, మేము మాకు తెలిసిన దానిని ఆరాధించువారము. రక్షణ యూదులలో నుండియే కలుగుచున్నది. అయితే యదార్థముగా ఆరాధించువారు ఆత్మతోను, సత్యము తోను తండ్రిని ఆరాధించు కాలము వచ్చుచున్నది. అది ఇప్పుడునూ వచ్చేయున్నది. తన్ను


ఆరాధించువారు అట్టివారే కావలెనని తండ్రి కోరుచున్నాడు.

దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను, సత్యము తోను ఆరాధింపవలెను (యోహాను 4:21-24).

**మొట్టమొదటిగా బైబిలునందే సత్యమును కనుగొనగలము.** "సత్యము నందు వారిని ప్రతిష్ఠచేయుము. నీ వాక్యమే సత్యము," (యోహాను 17:17). దేవుని వాక్యము సత్యము. ఇది యూదులు చేసే నిష్ప్రయోజమైన ఆరాధనకు భిన్నమైనది. వారు దేవుని వాక్యమును బట్టి గాక తమ పెదవులతోనే ఆరాధించువారు. "ఈ ప్రజలు తమ పెదవులతో నన్ను ఘనపరచుదురు గాని, వారి హృదయము నాకు దూరముగా యున్నది. మనుష్యులు కల్పించిన పద్ధతులు దైవోపదేశములని బోధించుచు వారు వ్యర్థముగా ఆరాధించుచున్నారు (మత్తయి 17:9). ఆరాధనమూర్తి మనము కాదుగాని, దేవుడే. గనుక మనము ఆయననెట్లు ఆరాధించాలో ఆయనే నిర్ధారించును. దేవుని యెట్లు ఆరాధించాలో చెప్పేవాడు మానవు కాజాలడు.

**ప్రయోజన కరమైన ఆరాధనను మనం చేయాలంటే దేవుడిచ్చిన మాదిరిని బట్టియే దాన్ని చేయాలి.** ఆయన ఇచ్చిన మాదిరిని అనుసరించని వారు దేవునికిష్టులు కారు. పాతనిబంధనలో ఒక ఉదాహరణ ఇక్కడ చూద్దాం. "అహరోను కుమారులైన నాదాబు, అబీహులు తమతమ ధూపార్తులను తీసుకొని వాటిలో నిప్పులించి వాటిమీద ధూప ద్రవ్యములుంచి యెహోవా తమ కాజ్ఞానింపని వేరొక అగ్నిని ఆయన సన్నిధికి తేగా, యెహోవా సన్నిధి నుండి అగ్ని బయలుదేరి వారిని కాల్చివేసెను, వారు యెహోవా సన్నిధిని మృతి పొందిరి" (లేవీ10:1-3). దేవుని సత్యముతో ఆరాధించుట అంటే ఆయన ఇచ్చిన ఆరాధన నమూనాను పాటించుటయే. ఈ ఆరాధన కేవలం దేవునికే కేంద్రీకృతమై యుండాలి. యేసును శోధించుచున్న అపవాదితో "సాతానా పొమ్ము, ప్రభువైన నీ దేవునికి మ్రొక్కి ఆయనను మాత్రము సేవింప వలెననెను (మత్తయి 4:10).

**సత్యముతో దేవుని నారాధించుటలో క్రైస్తవులు అనుసరించవలసిన నమూనా ఏది?** ఆదిమ సంఘం ఆదివారమును చందానిచ్చుచు కూడుకొనిరి. "నేను వచ్చినప్పుడు చందా ప్రోగు చేయకుండా ప్రతి ఆదివారమున మీలో ప్రతీ వాడును  తాను వర్ధిల్లిన కొలది కొంత సొమ్ము నిలువ చేయవలెను (1 కోరింథి 16:2)." ఆదిమ సంఘము రొట్టె విరుచుటకు ప్రతీ ఆదివారమున కూడుకొనిరి (మత్తయి 26:26-29; 1 కోరింథి 11:18-25). దేవుని ఆరాధనలో క్రైస్తవులు ప్రార్థించాలి.




బోధించు విధమును మీకు జ్ఞాపకము చేయును" (1 కోరింథి 4:17). అట్లు సంఘ సభ్యులందరు ఏకమనస్సు, ఏక తాత్పర్యము కలిగియుండి ఒకే నియమము చొప్పున నడుతురు. "సహోదరు లారా! మీరందరూ ఏకభావముతో మాట్లాడవలెననియు, మీలో కక్షలు లేక యేక మనస్సు తోను, యేక తాత్పర్యము తోను మీరు సన్నద్ధులై యుండవలె ననియు, మన ప్రభువైన యేసుక్రీస్తు పేరిట మిమ్మును వేడుకొనుచున్నాను అని పౌలు వ్రాసాడు (1కొరింథి 1:10).

వాద్యములు లేకుండా పాటలు పాడాలి అని హెచ్చరింపబడిరి. "కాబట్టి ఆత్మతో ప్రార్ధన చేతును. మనస్సుతోన ప్రార్ధన చేతును, ఆత్మతో పాడుదును. మనస్సు తోను పాడుదును" (1 కోరింథి 14:15; ఎఫెసీ 5:19; కొలస్స 3:16).

ప్రతి ఆదివారమున వాక్యము నుపదేశము జరిగింపబడాలని క్రైస్తవులకు హెచ్చరిక ఇయ్యబడినది. "ఆదివారమున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు పౌలు మరునాడు వెళ్లనై యుండి వారితో ప్రసంగించుచు అర్ధరాత్రి వరకు విస్తరించి మాటలాడుచుండెను. (అపొ.కా 20:7).

ఈ హెచ్చరికలు ప్రతి క్రైస్తవుడు గైకొనవలెను. అపొ. పౌలు ఇట్లు వ్రాసాడు: "ఇందు నిమిత్తము ప్రభువు నందు నా ప్రియుడును, నమ్మకమైన నా కుమారుడునకు తిమోతిని మీ యొద్దకు పంపియున్నాను. అతడు క్రీస్తునందు నేను నడుచుకొను విధమును అనగా ప్రతి స్థలములోను, ప్రతి సంఘములోను నేను


యదార్ధమైన ఆరాధన దేవుని చిత్త ప్రకార ముండవలెను గాని, మన యిష్టానుసారముగా కాదు. మనము నిష్కపటముగా ఆరాధించాలి. ఆ ఆరాధన సత్య వాక్య ప్రకారమైనదై యుండాలి. కొందరు ఎంత నిష్కపటులైనను, వాక్యమును బట్టి ఆరాధించరు. నైతికంగా సత్ప్రవర్తను అయినను వారి ఆరాధన సత్యారాధన కాదు. మానవుల కల్పిత బోధనలను, ఆచారములను విడిచి దేవుని వాక్యము చెప్పు రీతిగా ఆరాధించుటకు అందరూ ప్రయత్నించాలి. దేవుని వాక్యమే సత్యము.

**–హేంక్ లారెన్స్**

# ఒక మాదిరి ప్రార్థన

## (A Model Prayer)

*- Jim Waldron*



యేసుప్రభువు యొక్క సువార్త పరిచర్య ఆరంభదినాలలో తన శిష్యుల కాయన ఒకమాదిరి ప్రార్థన నేర్పించారు. “కాబట్టి మీరీలాగు ప్రార్థన చేయుడి: పరలోకమందున్న మా తండ్రీ, నీ నామము పరిశుద్ధపరచబడును గాక, నీ రాజ్యము వచ్చును గాక, నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమి యందును నెరవేరును గాక. మా అనుదినాహారము నేడు మాకు దయ చేయుము. మా రుణస్థులను మేము క్షమించి యున్న ప్రకారము మా రుణములు క్షమించుము. మమ్మును శోధనలోకి తేక దుష్టుని నుండి మమ్మును తప్పించుము” (మత్తయి 6:9-13).

**మనము గమనించ దగిన విషయములు**: 1. యిది ఒక మాదిరిగా ఇయ్యబడిన ప్రార్థన అని గమనించుము. అది క్రీస్తు యేసు మరణ సమాధి, పునరుత్థానములకు ముందు నేర్పించ బడిన మాదిరి ప్రార్థన. “కాబట్టి మీరు ఈలాగున ప్రార్థన చేయుడి”యని ఆయన వారిని ముందుగా హెచ్చరించారు. మాకు ప్రార్థన చేయుట నేర్పుమని శిష్యు లాయనను అడిగినప్పుడు “ఆయన మీరు ప్రార్థన చేయునప్పుడు” అనే మాటలతో దానిని ప్రారంభించారు (లూకా 11:1-4). ఈ మాదిరి ప్రార్థనలోని మాటలను ఆయన పలుకక ముందు మత్తయి 6:7లో “మీరు ప్రార్థన చేయునప్పుడు అన్య జనులవలె వ్యర్థమైన మాటలు వచింప వద్దు. విస్తరించి మాటలాడుట వలన తమ మనవి వినబడునని వారు తలంచు చున్నారు” అని హెచ్చరించారు. గనుక ప్రభువు నేర్పిన ప్రార్థననే వారు వల్లించా లని ఆయన ఉద్దేశ్యము కాదు.

**ఈ మాదిరి ప్రార్థన పెంతెకొస్తుకు ముందియ్యబడెనని గమనించుము.** (అపొ.కా. 2వ అధ్యాయము చూడుము). అందువలన నీ రాజ్యము వచ్చును గాక యని వారికి చెప్పబడింది. అపొ.కా. 2వ అధ్యాయములో ఆయన రాజ్యమైన సంఘము వచ్చేసింది. యేసుక్రీస్తు పునరుత్థానుడైన మొదటి పెంతెకొస్తు నాడు యెరూషలేములో ఆయన రాజ్యమైన సంఘము 3000 మందితో ఆరంభమయ్యింది (అపొ.కా. 2:33 – 41). ఆయన రాజ్యము వచ్చేసింది. గనుక ఇప్పుడు అది విస్తరించుచున్నట్లు మనం ప్రార్థించాలి. యిది జరిగిన కొంత కాలానికి "ఫిలిప్పు దేవుని రాజ్యమును గూర్చియు యేసుక్రీస్తు నామమును గూర్చియు సువార్త ప్రకటించుచుండగా వారతని నమ్మి పురుషులును, స్త్రీలును బాప్తిస్మము పొందిరి" (అపొ.కా. 8:12). యిది సమరయలో జరిగెను. యోహాను ప్రకటన గ్రంథము వ్రాయుసరికి అతడు "యేసునుబట్టి కలుగు శ్రమలోను, రాజ్యములోను పాలివాడై యున్నట్లు" చెప్పాడు (ప్రకటన 1:9).

ఆమేన్ అను మాటలతో ప్రభువు ఈ ప్రార్థనను ముగించారు. ఆయన వ్యక్తిగతంగా ఆనాడు వారితో యున్నారు. తరువాత ఆయన పరలోకమునకేగి పోవునప్పుడు, "ఆ దినమున దేనిని గూర్చియు మీరు నన్ను అడుగరు, మీరు తండ్రిని నాపేరట ఏమి అడిగినను ఆయన మీకు అనుగ్రహించునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నానని" తన శిష్యులకు తెలియజేసెను (యోహాను 11:13). మరల "ఆ దినమున మీరు నాపేరట అడుగుదురు గాని..." అని వారితో చెప్పెను (16:26). గనుక నేడు మన ప్రార్థనలన్నియు తండ్రియైన దేవునికి చేయుచు యేసుక్రీస్తు నామమున అడుగుచున్నాము. ఏలయనగా ఆయన మన మధ్యవర్తియైయున్నారు. "దేవుడొక్కడే, దేవునికిని నరులకును మధ్యవర్తియు ఒక్కడే; ఆయన క్రీస్తు యేసనునరుడు" (1తిమోతి 2:5).

యేసుక్రీస్తు మన ప్రధాన యాజకుడు కూడా (హెబ్రీ 8:1). క్రీస్తు రాజ్యమైన సంఘములో ఒక ప్రత్యేక యాజకవర్గమంటూ యేదీలేదు. ఏలయనగా యేసుక్రీస్తు మనందరిని తనకు యాజకులనుగా చేసికొని యున్నారు (ప్రకటన 1:6). గనుక క్రీస్తు సంఘములో యున్న విశ్వాసులందరు యాజకులే. ఏలయనగా క్రైస్తవులు "పరిశుద్ధ జనమును ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజక సమూహమునై యున్నారు" (1 పేతురు 2:9). మనము రాజులైన యాజక సమూహము గనుక మన మధ్యవర్తి యైన యేసుక్రీస్తు ద్వారా దేవుని కృపా సింహాసనమును నేరుగా మనము చేరు కొనగలము" (హెబ్రీ 4:14).

**యేసు నేర్పిన మాదిరి ప్రార్థనలో**

**పది అంశములున్నాయి :** అవి తండ్రిని సంబోధించుట, తండ్రి నామమును ఘన పరచుట, రాజ్యము కొరకు ప్రార్థించుట, దేవుని చిత్తము భూలోకమందును నెరవేరునట్లు ప్రార్థించుట, మన అనుదినాహారము కొరకు ప్రార్థించుట, క్షమాపణ కొరకు ప్రార్థించుట, దుష్టుని నుండి విడుదలకు ప్రార్థించుట ఘనత, మహిమ, రాజ్యము తండ్రిదేయని ఒప్పు కొనుట, యేసునామమున ప్రార్థించుట, ఆమేన్ అని చెప్పుట. ఈ అంశములను ఇప్పుడు పరిశీలింతుము:

**1. తండ్రిన సంబోధించుట :** "పరలోకమందున్న మా తండ్రీ" ఆయన మన తండ్రియైన దేవుడు గనుక మన ప్రార్థనలో ఆయననట్లు సంబోధించాలి (అపొ.కా. 4:24). ఆయన మన ఆత్మీయ తండ్రి. మనందరికీ భూసంబంధమైన తండ్రులున్నారు (హెబ్రీ 4:9) గాని సజీవుడైన దేవుడే మన ఆత్మలకు తండ్రియై యున్నారు. అందువలన ఏదోఒక మనుష్యుడు తండ్రి (ఫాదర్) అనే బిరుదు తగిలించు కొనుట, అట్లు పిలిపించుకొనుట పాపము. "భూమి మీద ఎవనికిని తండ్రి యని పేరు పెట్టవద్దు, ఒక్కడే మీ తండ్రి, ఆయన పరలోక మందున్నాడు" అని యేసు బోధించారు (మత్తయి 23:9).

**2. తండ్రి యొక్క నామమును ఘనపరచాలి :** "నీ నామము ఘనపరచ బడునుగాక!''. అనగా ఆయన నామమును పరిశుద్ధముగా ఎంచాలి. దేవుని సింహాసనము చుట్టుయున్న సెరాపులు, "సైన్యములకు అధిపతియైన యెహోవా పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు'' అని రాత్రింబగళ్ళు ఆయనను కొని యాడుచు యుండును (యెషయా 6:3; ప్రకటన 4:8).

**3. రాజ్యము కొరకు ప్రార్థించాలి:** యేసుప్రభువు ఈ మాదిరి ప్రార్ధన నేర్పించేసరికి ఆయన రాజ్యము ఇంకా స్థాపించబడియుండ లేదు. అయితే ఆయన రాజ్యమైన సంఘము బలముతో, పెంతెకొస్తు దినమున యెరూషలేములో స్థాపించ బడెను (మార్కు 9:13; అపొ.కా. 2:33 - 41). అది స్థాపించబడి యున్నట్లు పరిశుద్ధాత్ముడు (కొలస్స 1:13)లో మనకు నిర్ధారణ యిచ్చి యున్నారు. ఆయన రాజ్యమైన సంఘము వచ్చేసింది. స్థిరపడియున్నది గనుక అది రావాలనిగాక అది భూలోక మంతా విస్తరించాలని మనము నేడు ప్రార్థించాలి (హెబ్రీ 12:28).

**4. పరలోకమందు దేవుని చిత్తము నెరవేరుచున్నట్లు భూమిమీదను నెరవేరాలని మనం ప్రార్థించాలి :** మనము రాజుల కొరకు, అధిపతుల కొరకు ప్రార్థించాలి. వారు తమ ఏలు బడిని దేవుని చిత్త ప్రకారము చేయాలని ప్రార్థించాలి (1 తిమోతి 2: 2). మన జీవితములలో కూడ ఆయన చిత్తము నెరవేరునట్లు ప్రార్థించాలి. "నా యిష్టము

నెరవేర్చుకొనుటకు నేను రాలేదు; నన్ను పంపిన వాని చిత్తము నెరవేర్చుటకే నేను వచ్చితినని" యేసు చెప్పెను (యోహాను 6:38).

**5. మా అనుదినాహారము నేడు మాకు దయచేయుమని ప్రార్థించాలి :** ధనము కొరకు కాదు గాని మన దైనందిన అవుసరముల కొరకు ప్రార్థించాలి. జ్ఞానియైన సొలొమోను ఇట్లు ప్రార్థించాడు. "పేదరికమునైనను ఐశ్వర్యమునైనను నాకు దయచేయకుము. తగినంత ఆహారము నాకు అనుగ్రహింపుము. ఎక్కువైన యెడల నేను కడుపునిండిన వాడనై నిన్ను విసర్జించి, యెహోవా యెవడని అందునేమో లేక బీదనై దొంగిలి నా దేవుని నామమును దూషింతునేమో" (సామె 30:8, 9). సంతుష్టిసహితమైన దైవభక్తి గొప్ప లాభ సాధకమైయున్నది. కాగా అన్న వస్త్రములు గలవారమైయుండి వాటితో తృప్తిపొందియుందము (1తిమోతి 6:6-9).

**6. క్షమాపణ కొరకు ప్రార్థించాలి:** క్షమాపణ కొరకు ప్రార్థించు నప్పుడు మనమే క్షమాగుణము కలిగి యుండాలి. "మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల ఆయన నమ్మదగినవాడును, నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును" (1యోహాను 1:9).

**7. దుష్టుని నుండి విడుదల కొరకు ప్రార్థించాలి :** దేవుడు తన వారిని ప్రేమించి, కటాక్షించును. మన దేవుడు ఎంతో జాలియు, కనికరమును గలవాడు (యాకోబు 5:11). గనుక దుష్టుని నుండి ఆయన మనలను రక్షించునట్లు ప్రార్థించవలెను.

**8. దేవుని యొక్క మహిమను ఘనతను ఒప్పుకొనాలి:** "రాజ్యము, బలము, మహిమయు నీవైయున్నవి, ఆమెన్" అని యేసు ఆ ప్రార్థనలో నేర్పించారు (మత్తయి 6:13). మరల "క్రీస్తుయేసు మూలముగా సంఘములో తరతరములు, సదాకాలము మహిమ కలుగునుగాక, ఆమేన్" (ఎఫెసీ 3:21; ప్రకటన 4:11).

**9. యేసు నామమున ప్రార్థించాలి:** పైనుదహరించిన రీతిగా మన ప్రార్థనలు యేసునామమున చేయ బడాలి. ఆయన మన ప్రధాన యాజకుడు, మన మధ్యవర్తి గనుక ఆయన ద్వారా మన ప్రార్థనలు దేవునికి చేయాలి. ఆయన నేర్పినది మాదిరి ప్రార్థన గనుక ఆయన నామమును గూర్చి అక్కడ యేమీ చెప్పబడలేదు.

**10. ఆఖరిగా, ఆమేన్ అని పలకాలి :** ఆమేన్ అనునది హెబ్రీ పదము. అట్లవునుగాక యని దాని యర్థము. 1 కొరింథీ 14:16 చదువుము.

**- జిమ్ వాల్డన్**

# మానవుని రక్షించుటకు దేవుని పథకము
## (God's Plan to save man)

*- Joshua Gootam*

పాపము నుండి మానవుని రక్షించు నిమిత్తము సర్వశక్తిగల దేవుడు సంకల్పించెను. మానవులు తమ పాపముల అపరాధము నుండి విడుదల పొందవచ్చును. పాపము యొుక్క బానిసత్వము నుండి వారు స్వతంత్రము పొందవచ్చును. మరియు మానవులు పాపపు శిక్ష నుండి తప్పించు కొనవచ్చును. అయితే మానవుని రక్షించు దేవుని పథకమును గూర్చి దేవుని గ్రంధము నుండి కొన్ని సంగతులను మీకు వినిపించుగోర్తాను. యేసుక్రీస్తు మరణమునకు లోనై, మరణము నుండి సజీవునిగా లేచిన తరువాత యిట్లు పలికెను; "క్రీస్తు శ్రమపడి మూడవ దినమున మృతులలో నుండి లేచు ననియు, యెరూషలేము మొదలుకొని సమస్త జనములలో ఆయన పేరట మారుమనస్సును పాపక్షమాపణయు ప్రకటింప బడుననియు వ్రాయబడి యున్నది" (లూకా 24:46,47).

**మానవుని రక్షించు దేవుని పథకము ప్రకటింపబడవలెను.** ఆయన పేరట మారుమనస్సు పాపక్షమాపణ ప్రకటింప బడవలెను. సువార్త ప్రకటన యను వెర్రితనము చేత నమ్మువారిని రక్షించుట దేవుని దయాపూర్వక సంకల్పమాయెను అని లేఖనములు చెప్పుచున్నవి (1 కొరింధీ 1:21). సువార్తను ప్రకటించుట కొందరికి యిష్టము కాకపోయినను మానవుని రక్షించు దేవుని సంకల్పము బోధింప బడవలసినదై యున్నది. దేవుని సువార్తను బోధించుట యొుక్క ప్రాముఖ్యతను మనము గ్రహించ వలెను. మానవుడు జ్ఞానము కలవాడు. తన జీవితములో నిర్ణయములను గైకొను శక్తి గలవాడు. అతడు గైకొను నిర్ణయములు మంచివిగాని చెడ్డవిగాని కావచ్చును. గాని అతడు నిర్ణయము లకు గైకొనవలసి వచ్చును.

**సువార్త ప్రకటనలో దేవుని యొుక్క సంకల్పము మానవునికి తెలియజేయ బడును.** మానవుని జ్ఞాన వికాసము కొరకు సువార్త ప్రకటన పనిచేయును. కాని యెవరికిని సేవించెడనోయను నిశ్చయతను మానవుడు గైకొనవలెను ఏలయనగా ఎవడును ఇద్దరు యజమానులకు సేవ చేయలేడు (మత్తయి 6:24). తన జీవితములో ఏ మార్గమందు ప్రయాణించవలెనో మానవుడే

నిర్ణయించుకొనివలెను. ''ఇరుకు ద్వారమున ప్రవేశించుడి; నాశనమునకు పోవు ద్వారము వెడల్పును, ఆదారి విశాలమునై యున్నది, దాని ద్వారా ప్రవేశించు వారనేకులు. జీవమునకు పోవు ద్వారము ఇరుకును ఆ దారి సంకుచితమునై యున్నది, దానిని కనుగొనువారు కొందరే" యని యేసు బోధించెను (మత్తయి 7:13,14).

స్వప్నముల ద్వారాను, దర్శనముల ద్వారాను లేక దేవుని స్వరమును నేరుగా వినుటవలనను ప్రజలు రక్షింపబడరు. మనుష్యులిచ్చే సాక్ష్యములను బట్టి వారు దేవుని చిత్తమును తెలిసి కొనలేరు. తమ రక్షణార్ధమైన దేవుని సంకల్పమును, మానవులు దైవప్రేరిత గ్రంధమగు బైబిలును చదువుట ద్వారా మాత్రమే తెలిసికొనగలరు (2తిమో 3: 16,17).

మానవుని రక్షించు పధకములో దేవుని కుమారుని యొక్క మరణము అత్యవసరమని మనము గ్రహించు టయే గాక లూకా 24:46, 47 ప్రకారము అది ప్రకటింపబడుట కూడ అత్యవుసరమై యున్నది. క్రీస్తు శ్రమపడి మూడవ దినమున మృతులలో నుండి లేచు ననియు, అది సమస్త జనులలోను ప్రకటింపబడుననియు వ్రాయబడి యున్నది.

మానసిక శాస్త్రము మానవుని పాపములకు ఒక నిజమైన విరుగుడు ను చూపించుటలేదు. పాపము చేసినవాడు అపరాధి, ఈ అపరాధ మును తొలగించునది మానసిక శాస్త్రములో ఏదియునులేదు. అందరును పాపముచేసి దేవుడను గ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు (రోమా 3:23). పాపము యొుక్క సమస్యలను పరిష్కరించుటకు తత్వశాస్త్రములో ఏమియునులేదు, పాపముయొక్క ఉనికిని తిరస్కరించి నంత మాత్రమున అవినీతి తొలిగి పోదు. మంచి చెడుగులను దేవుడే నిర్ణయించి ప్రకటించెను.

నైతికముగా మంచి జీవితమును జీవించుచున్నంత మాత్రమున పాపపు సమస్య పరిష్కరింప బడబోదు. మానవులు తమ స్వనీతి క్రియలను బట్టి తమ్మును తాము రక్షించు కొన లేరని బైబిలు విపులముగా బోధించు చున్నది. మానవుని నీతిక్రియలన్నియు దేవుని దృష్టిలో మురికిగుడ్డల వంటి వని యెషయా 64:6లో వ్రాయబడి యున్నది.

**పాపము నుండి రక్షింప బడ వలెనంటే మానవులు క్రీస్తు యొుక్క మరణముపై ఆధారపడవలెను.** దేవుని కుమారుడైన క్రీస్తు రక్తము ద్వారానే పాపము నుండి విమోచన కలుగును. (ఎఫెసీ 1:7). క్రీస్తు రక్తము ద్వారానే పాపక్షమాపణ లభించును (కొలస్స 1: 14). క్రీస్తు యొుక్క మరణము ద్వారా పాపమునుబట్టి వేరుపడిన మానవుడు

దేవునితో సమాధానపడగలడు (రోమా 5:10). క్రీస్తు యొక్క రక్తము ద్వారానే మానవుడు నీతిమంతుడని తీర్చ బడును (రోమా 5:9).

దేవుని ఆజ్ఞాతిక్రమమే పాపము. ఆజ్ఞాతిక్రమమును బట్టి శిక్ష కలుగుట తప్పదు. పాపమువలన కలుగు జీతము మరణము (రోమా 6:23). అతిపరిశు ద్ధుడైన దేవుడు పావముతో సహవాసము చేయలేడు. గాని ఆయన మానవుని ప్రేమించి అతని రక్షింప బూనుకొనెను. మానవులను పాపము నుండి రక్షించు నిమిత్తము దేవుడు మన యతిక్రమము లనన్నిటిని యేసుక్రీసు పై మోపెను. దేవుడు తన ఏకైక కుమారుని పాపప్రాయశ్చిత్తార్థ బలిగా నర్పించెను. "ఎందుకనగా మన మాయనయందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మనకోసము పాపముగా చేసెను" (2కొరింథీ 5:21).

మానవుని రక్షించు దేవుని పథకములో క్రీస్తు యొక్క మరణము అత్యవసరము. ఇది ప్రకటింప బడవలెను. దేవుని యొక్క సంకల్పము లేనిదే మానవులు తమ్మును తావే రక్షించుకొన జాలరని మానవులు ఎరుగవలెను. అంటే పాపము నుండి విమోచించు క్రీస్తు రక్తమునకు వేరుగా మానవుడు రక్షింప బడజాలడు. క్రీస్తు శ్రమపడని యెడల పాపక్షమాపణ దొరకకపోవును. గాని ఆయన మరణము ద్వారా మనకు జీవము ప్రసాదింపబడెను. అందుకే "ఇమ్మానుయేలు రక్తము, ఇంపైన యూటగు, ఓపాపి యందు మున్గుము పాపంబుబోవును" అని మనము పాడుచూ యుంటాము.

**మానవులు పావము నుండి రక్షింపబడుటకు క్రీస్తు యొక్క మరణము అవసరము.** ఆయన సిలువపై మరణించుట ఎంత ప్రాముఖ్యవెూ మృతులలో నుండి సజీవుడై లేచుటకూడ అంతే ప్రాముఖ్య ము. క్రీస్తు మృతులలో నుండి లేచుటయు, మానవులకు పాప క్షమాపణ అనుగ్రహింపబడుటయు అనునవి ఒకదానితో ఒకటి సంబంధము కలిగి యున్నట్లు లూకా 24:46, 47లో మనము చూడగలము.

మానవుని పాపములు క్షమించబడ వలెనంటే, క్షమించేవారికి అధికార ముండవలెను. అయితే పాపములు క్షమించుటకు భూమిమీద మనుష్య కుమారునికి అధికారము కలదని మీరు తెలిసికొనవలెనని యేసు మార్కు 2:10లో చెప్పెను. పరలోక దేవుని ఆజ్ఞను అతిక్రమించుట పాపము గనుక, పాపక్షమాపణ దేవుని పనియై యున్నది. "పాపము చేయు ప్రతివాడును ఆజ్ఞను అతిక్రమించును; ఆజ్ఞాతిక్రమమే పాపము పాపములను తీసివేయుటకై ఆయన ప్రత్యక్షమాయెనని" భక్తుడైన యోహాను

వ్రాసెను (1 యోహాను 3:4,5).

1 కొరింథి 15వ అధ్యాయము లో అపో పౌలు క్రీస్తు యొక్క పునరుత్థానమునకును మానవుల పాప క్షమాపణకును గల సంబంధమును చూపించెను. "క్రీస్తు లేపబడని యెడల మీ విశ్వాసము వ్యర్థమే. మీరింకను మీ పాపములలోనే యున్నారు" అని అతడు 17వ వచనములో పలికెను. క్రీస్తు లేపబడని యెడల ఆయన దేవుని కుమారుడు కాదు. గాని ఆయన మృతులలో నుండి పునరుత్థానుడై నందున పరిశుద్ధమైన ఆత్మనుబట్టి దేవుని కుమారుడగా ప్రభావముతో నిరూపింపబడెను గనుక (రోమా 1:4). పాపములు క్షమించుటకు ఆయనకు అధికారమున్నది. పాప క్షమాపణ ఆయన నామమున ప్రకటించ బడవలె నని వ్రాయబడియున్నది. ఆయన నామము అనగా ఆయన అధికారము నుబట్టి అని యర్థము. అందుకే పునరుత్థానుడైన యేసు భూలోకమందును, పరలోకమందును నాకు సమస్తాధికార మీయబడి యున్నదని చెప్పెను (మత్తయి 28:18).

లూకా 24వ అధ్యాయములో మనము చూచిన రీతిగ ప్రభువు నామమున మారుమనస్సు, పాపక్షమాపణలు ప్రకటించుట యెరూషలేములో ఆరంభము కావలసి యుండెను. క్రీస్తు పునరుత్థానుడైన మొదటి పెంతెకొస్తునాడు అది అక్షరాల నెరవేరెను. ఆ దినమున' యెరూషలేములో సమకూడిన వేలకొలది యూదులకు యేసుక్రీస్తు సువార్తను మొట్ట మొదటిగా పేతురు ప్రకటించెను. ఆ సువార్తను వినినవారు సహోదరులారా రక్షింపబడుటకు మేమేమి చేయవలె నని అడుగగా, పేతురు ''మీరు మారు మనస్సుపొంది, పాపక్షమాపణ నిమి త్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వర మును పొందుదురు" అని చెప్పెను (అపొ.కా. 2:37, 38). ఈ ప్రజలు పాపక్షమాపణ పొందవలెనంటే వారు యేసుక్రీస్తు నామమున లేక ఆయన అధికారమునుబట్టి మారుమనస్సు, బాప్తిస్మము పొందవలెనని పేతురు చెప్పెను. అతని మాటల నగీకరించిన ఇంచుమించు మూడువేల మంది ఆనాడు బాప్తిస్మము పొందిరి, రక్షింప బడిరి. వారివలె ఈనాడు నీవును యేసు నందు విశ్వాసముంచి, నీ పాపముల విషయమై మారుమనస్సు పొంది, క్రీస్తు నందలి నీ విశ్వాసమును బహిరంగ ముగా ఒప్పుకొని, పాపక్షమాపణ నిమిత్తము నీటిలో ముంచడము బొందిన యెడల, రక్షింపబడుదువు. దేవుడు నిన్ను రక్షించుటకు ఏర్పరచిన ఈ గొప్ప సంకల్పమును నీవెట్లు నిరాకరించ గలవు?

**– జాషువా గూటం**

# రక్షణానందము

## (The Joy of Salvation)

*- Owen Cosgrove*

దావీదు బత్సెబతో పాపము చేసిన తరువాత 51వ కీర్తనను కీర్తనల గ్రంథములో వ్రాసాడు. క్షమాపణ కొరకు అతడు చేసిన విజ్ఞాపనను 12వ వచనములో మనము చూడగలము. "నీ రక్షణానందము నాకు మరల పుట్టించుము, సమ్మతి గల మనస్సు కలుగ జేసి నన్ను దృఢపర్చుము" అని అతడు దేవునికి విజ్ఞాపన చేసాడు.

**రక్షణలో ఆనందమున్నది :** దేవునితో నడుచుటలో గల ఆనందమును దావీదు ఎరిగియుండెను. అతని యౌవనకాలమందున్న భక్తి, పవిత్రతలు మనకు 23వ కీర్తనలో లభ్యమవుతాయి. క్రైస్తవజీవితము యొక్క ప్రాథమిక భాగము ఆనందము. కోలిడ్జ్ అను నతడు ఇట్లు చెప్పాడు: ''మంచి కావ్యము వ్రాయాలంటే ఒకనికి అంతరంగిక ఆనందమవుసరము: మన జీవితంలో అన్ని విషయాల్లోను యిది సత్యము. క్రైస్తవ జీవితం బాగుగా జీవించాలంటే ఒకనికి అంతరంగిక సంతోషము అవుసరము''. ఆనందించుడి, మరల చెప్పుదును ఆనందించుడి (ఫిలిప్పీ 4:4).

**పాపము వలన రక్షణానందము కోల్పోవుదుము :** విశ్వాసఘాతకుల మార్గము కష్టము (సామె 13:15). "మీ పాపము మిమ్మును పట్టుకొనునని తెలిసికొనుడి'' (సంఖ్యా 32:23). పాపమువలన నీ ఆరోగ్యము, నీ మనస్సు, నీ ఆనందము, నీ సంతోషము, నీ కుటుంబము, నీ గౌరవము, నీ శాంతి, నీ నిరీక్షణ, నీ అత్మ పాడగును. పాపము చేయు ప్రతి వాడును మరణము నొందును. పాపము వలనవచ్చు జీతము మరణము. పాపమును గూర్చి దేవుడు మనలను ఎంత హెచ్చరించి నను, మనం మన ఆత్మలను మనవేం హత్యచేసికొనుచున్నాము. అందువలన 'మీరు పడిపోకుండా జాగ్రత్తగా చూచుకొనుడి''యని లేఖనములు తరుచు హెచ్చరించుచున్నవి.

**రక్షణానందమును తిరిగి పొందవచ్చును, తిరిగి సంపాదించుకొనవచ్చును :** క్రైస్తవుడు కానివాడు యేసు ప్రభువు నందు విశ్వసించి, పాపములు విషయమై మారుమనస్సు పొంది, పాప క్షమాపణ నిమిత్తము బాప్తిస్మముపొంది ఈ రక్షణానందములో ప్రవేశింప వచ్చును (అపొ.కా. 2:38; 22:16). పాపము

చేసిన క్రైస్తవుడు మారు మనస్సు పొంది, ప్రభువును క్షమాపణ వేడుకొని రక్షణానందమును తిరిగి సంపాదించు కొనవచ్చును (అపొ.కా. 8: 22).

ఇప్పుడేమంతా ఆలస్యమైపో లేదు. రక్షణానందమును కోల్పోయిన వాడు కడుగబడవచ్చును, శుద్ధిచేయబడవ చ్చును. నీతిమంతుడని తీర్చబడవచ్చును (1కొరింధి6:11). పాపము చేసిన తన బిడ్డలు తిరిగి రావాలని దేవుడు కోరు చున్నారు. వారు తిరిగి వచ్చినప్పుడు పరలోకములో గొప్ప సంతోషము కలుగును!

**– ఆవెన్ కాస్‌గ్రోవ్**


## కీర్తన 51:1-9

దేవా! నీ కృపచొప్పున నన్ను కరుణింపుము.
నీ వాత్సల్య బాహుళ్యము చొప్పున నా అతిక్రమములను తుడిచివేయుము.
నా దోషము పోవునట్లు నన్ను పవిత్ర పరచును.
నా అతిక్రమములు నాకు తెలిసేయున్నవి.
నా పాప మెల్లప్పుడు నా యెదుట నున్నది.
నీకు కేవలము నీకే విరోధముగా నేను పాపము చేసి యున్నాను.
నీ దృష్టి యెదుట నేను చెడు తనము చేసియున్నాను.
కావున ఆజ్ఞ ఇచ్చునప్పుడు నీవు నీతిమంతుడుగా అగపడుదువు.
తీర్పు తీర్చునప్పుడు నిర్మలుడవుగా అగుపడుదువు.
నేను పాపములో పుట్టిన వాడను.
పాపములోనే నా తల్లి నన్ను గర్భమున ధరించెను.
నీవు అంతరంగములో సత్యము కోరుచున్నావు.
ఆంతర్యమున నాకు జ్ఞానము తెలియజేయును.
నేను పవిత్రడనగునట్లు హిస్సోపుతో పాపపము పరిహరింపుము.
హిమము కంటెను నేను తెల్లగా నుండునట్లు నీవు నన్ను కడుగుము.
ఉత్సాహ సంతోషములు నాకు వినిపింపుము.
అప్పుడు నీవు విరిచిన యెముకలు హర్షించును.
నా పాపములకు విముఖుడవు కమ్ము
నా దోషములన్నిటిని తుడిచివేయుము.

# తండ్రిగా రాజైన దావీదు

## (King David as a Father)

*- Roger D. Campbell*



యెష్షయి కుమారుడైన దావీదు తన జీవిత కాలంలో వివిధ పాత్రలను పోషించాడు. అతడొక గొర్రెల కాపరి. ఆయుధములు మోసేవాడు. రాజైన సౌలు దగ్గర సితార వాయించువాడు. యెహోవా యొక్క ప్రవక్త, ఒక భర్త, సైనికుడు, తండ్రి మరియు ఒక రాజు. అయితే అన్నింటికంటే ముఖ్యముగా తండ్రిగా యుండుట అతనికి సవాలుగా యండెను. తండ్రిగా అతడు కనబరచిన లక్షణములలో కొన్నిటిని మనం తప్పక అనుసరింపవచ్చును. అంతేగాకుండా అతడు మనము అనుసరింపదగని కొన్ని బలహీనతలను కూడా కనబరచెను. అయితే ఒక తండ్రి వలె రాజైన దావీదు లక్షణములను ఇప్పుడు గమనింతుము:

**దావీదు తన కుమారులను సరియైన క్రమశిక్షణలో పెంచలేదు.**


దావీదు కుమారుడైన అమ్నోను తన సొదరియైన తామారును బలాత్కార ముగా చెరచినప్పుడు ఆ సంగతి దావీదు విని బహురౌద్రము తెచ్చుకొనిన వాడాయెను. (2 సమూ 13:21). అయితే అతడు అమ్నోనుపై ఏవిధమైన చర్యలు తీసికొనినట్లగపడదు. అటు తరువాత దావీదు మరియొక కుమారు డైన అదోనీయా తన తండ్రి సింహాసన మును ఆక్రమించుకొన ప్రయత్నించగా "అతని తండ్రి నీవు ఈలాగున ఏల చేయుచున్నావని అతని చేత ఎప్పుడును విచారించి అతనికి నొప్పి కలుగజేయ లేదు" (1సమూయేలు 1:6) క్రమశిక్షణా రాహిత్యము, సహనముల వలన దావీదు కుటుంబము చెడిపోయెను. ఏలీ కూడా తన కుమారులను సరిగా గద్దించనందు యేమి జరిగనో గుర్తించుకొనుము (1 సమూ 3:13).

**దావీదు తన కుమారులలో ఒకని యెడల పక్షపాతము చూపెను.** దావీదుకు అనేక సంతానముండిరి. అయితే వారందరిలోను అబ్షాలోమును ఎక్కువ ప్రేమించెను. యాకోబు కూడ తన మిగతా 11 మంది కుమారల కంటే యేసేపును ఎక్కువ ప్రేమించి అదే పొరబాటును చేసాడు (ఆది.కా. 37:1-3). దావీదు అబ్షాలోమును ఎక్కువ ప్రేమించినందుకు వలన చివరకు అతని కుటుంబానికి, అతని ప్రఖ్యాతికి భంగము కలిగెను. అది రాజ్యముపై కూడా ప్రభావము చూపెను.

తన కుమారుని యొక్క తిరుగు బాటు వలన కలిగిన శ్రమలను దావీదు అనుభవించెను. అతడు దావీదు అమితముగా ప్రేమించిన కుమారడగు అబ్షాలోమే. దావీదుకు వ్యతిరేకముగా అతడు తిరుగుబాటుచేయగా దావీదు యెరూషము లేము నుండి పారిపోవలసి వచ్చెను. అబ్షాలోము తన స్వేచ్ఛా పూర్వక నిర్ణయములను గైకొని ప్రవర్తించినను, దాని పర్యవసానముగా దావీదు కటుంబము అల్లకల్లోల మాయెను. అతని రాజ్యము అంతా గజిబిజియాయెను. దీనంతటికి దావీదు బత్షెబతో చేసిన పాపము యొక్క పర్యవసానమాయెను (2సమూయేలు 11).

**దావీదు పుత్రవియోగమువలన కలిగి దుఃఖమును భరించవలసి వచ్చెను.** ఏ తలితండ్రియు తన కుమా రుడు మరణించాలని కోరుకొనరు. గాని దావీదు అట్టి దుఃఖ గడియలను మూడు మారులు ఎదుర్కొనెను. బత్షెబకు పుట్టిన తన మొదటి కుమారుడు, అమ్నోను, అబ్షాలోము కూడ మరణించిరి. అయితే అతని శ్రమలన్నిటిలను, బలహీనతల లోను పదేపదే శక్తి కొరకు దావీదు దేవునివైపు తిరిగాడు. "నా రక్షణకు, నా మహిమకు దేవుడే ఆధారము" అని

అతడు చెప్పాడు (కీర్తన 62:7).



తాను మరణించక ముందు తన కుమారుని యొక్క పనియందుదావీదు ఆసక్తిని కన బరచెను. తనకు బదులుగా తన కుమారుడైన సొలోమోను మందిర మును నిర్మించునని దేవుడు దావీదుకు తెలియజేసారు. మందిర నిర్మాణ విషయమై దావీదు బహు ఆసక్తి కలిగి యుండెను. సొలోమోను నిర్మించుచున్న ఆయులము నిమిత్తము దావీదు తన శక్తి వంచన లేక కృషి చేసి ఇశ్రాయేలు జనాంగము నాతడు సొలొమోను వైప త్రిప్పెను. నేటి తలిదండ్రులు తన బిడ్డల పనిలో ఆసక్తి కనుబరచిన యెడల, ప్రభువు పనిలో ఆసక్తి కనుబరచిన యెడల పని సుఖాంతమగును.

దావీదు మరణించినకముందు తన కుమారుని ఒక చక్కటి హెచ్చరిక నిచ్చాడు. అతడు సొలొమోనుకు ఇట్లు చెప్పాడు. లోకులందరు పోవలసి మార్గమున నేను పోవుచున్నాను. కాబట్టి నీవు ధైర్యము తెచ్చుకొని నిబ్బరము కలిగి నీ దేవుడైన యెహోవా అప్ప గించిన దానిని కాపాడి ఆయన మార్గముల ననుసరించి నడిచిన యెడల నీవు ఏ పని పూనుకొనినను, ఎక్కడ తిరిగినను అన్నిటిలో వివేకముగా నడుచుకొందువు (1 రాజులు 2:2-3). ఇంతకంటే ఏమంచి సలహా ఒక తండ్రి తన కుమారుని కీయగలడు?

మనందరివలె దావీదు కూడ మానవ మాత్రుడే. తండ్రి వలె అతడు కష్టములను భరించాడు. పొరబాట్లు చేసాడు. అతనేక సంగతులు చేసాడు. అయినను అతడు ఎన్నడు దేవుని విడువలేదు. దేవునికి ఇష్టపూర్వక మైనవాడు. ఇంత ప్రఖ్యాతి గాంచిన తండ్రియైన దావీదు నుండి మనము కూడా నేర్చుకోవాలి.

**- రోజర్ కేంబెల్**

# చచ్చినవారికి ఉపకారము చేయుట

## (Kindness to the Dead)

***- Glenn Colley***

మోయాబు దేశములో విధవ రాండ్రయిన నయోమి, రూతు ఇద్దరు బెత్లెహేముకు చేరుకొనిన తరువాత కొంత కాలానికి బోయజు యొక్క దాతృత్వాన్ని చవి చూడడం మొదలు కొన్నారు. అతని యొక్క మంచి తనమును కొనయాడుచు, నయోమి "బ్రతికిన వారికిని చచ్చిన వారికిని ఉపకారము చేయుట మానని యితడు యెహోవా చేత ఆశీర్వదింప బడును గాక యనెను" (రూతు 2:20).

బ్రదికిన వారికి చేయు ఉపకారమును మనము గమనించుట సులభమే. గాని చచ్చిన వారికి బోయజు ఎట్లు ఉపకారము చేయుచుండెను? దాని జవాబు, అతడు నయోమి యొక్కయు, రూతు యొక్కయు అవుసరాలలో సహాయపడు చుండెను. అట్లు చేయుటలో నయోమి, రూతు యొక్క మృతి జెందిన భర్తల యొక్క కోరికలను నెరవేర్చుచుండెను. ఎలీమెలెకు భార్య నయోమి, మహ్లోను యొక్క భార్య రూతు. విధవరాండ్రయిన వారి భార్యలను ఆదుకొనుచు మృతులైన వారిని బోయజు గౌరవించుచున్నాడు.

మనము చనిపోయి తరువాత విడిచివెళ్ళిన భార్యను, బిడ్డలను ఎవరైనా ఆదుకొంటే అది అత్యంత మధురమైనదిగా యుండును గదా! మన ప్రభువు సిలువమీద వ్రేలాడుచు తన తల్లియైన మరియ యొక్క బాధ్యతను యోహానకు అప్పగించారు (యోహాను 19:26-27). ఇంతకంటే ప్రగాఢమైన కోరిక మరొకటి యుండదు.

విధవరాండ్రు సంరక్షణార్ధమైన లేఖనములు పరిశుద్ధ గ్రంథములో మనకగుపడును. ఒక తండ్రిగాని, భర్త గాని మృతిజెంది విడిచి వెళ్లినవారిని గూర్చి మన ప్రభువు ఎక్కువ ఆసక్తిని కలిగియున్నారు. మోషే ధర్మశాస్త్రము కంటే ముందు చనిపోయిన భర్త విడిచి వెళ్ళిన స్త్రీని అతని సహోదరుడు భార్యగా పరిగ్రహించి ఆమెను సంరక్షించవలెననెడి ఆజ్ఞ కలదు (ఆదికా. 38:6-11). ద్వితీయో 25:5-7 ఇట్టి దాంపత్యమును ఆజ్ఞాపించెను. దానిని సహోదరుని బాధ్యతగా వర్ణించెను.

నిర్గమ 22:22-23లో "విధవరాలినైనను, దిక్కు లేని పిల్లనైనను బాధపెట్ట కూడదు. వారు నీ చేత ఏవిధముగానైనను

బాధనొంది నాకు మొఱ్ఱపెట్టిన యెడల నేను నిశ్చయముగా వారి మొఱ విందును" అని యెహోవా సిలవిచ్చారు. "ఏలయనగా నీ దేవుడైన యెహోవా పరమదేవుడును, పరమ ప్రభువునై యున్నారు. ఆయనే మహాదేవుడు, పరాక్రమంతుడు భయంకరుడైన దేవుడు. ఆయన నరుల ముఖమును లక్ష్యపెట్టని వాడు, లంచము పుచ్చుకొనని వాడు. ఆయన తలిదండ్రులు లేనివారికిని, విధవరాలికిని న్యాయము తీర్చి పరదేశి యందు దయయుంచి అన్న వస్త్రముల ననుగ్రహించువాడు" (ద్వితీ 10:17-18).

యేసు శాస్త్రులను పరిసయ్యులను గూర్చి హెచ్చరించుచు "వారు విధవ రాండ్ర యిండ్లను దిగమ్రింగుచు మారు వేషముగా దీర్ఘ పార్థనలు చేయుదురు. వారు మరి విశేషముగా శిక్ష పొందుదురని తన శిష్యులతో చెప్పెను'' (లూకా 20:47). ఎవరి యిల్లయినను దిగ మ్రింగుట తప్పేగాని ఆయన మాటలు వినుచున్న వారిని విధవరాండ్ర విషయ ములో ఆయన హెచ్చరించారు.

ఈ క్రైస్తవ యుగములో ఆయన విధవరాండ్రను గూర్చి ఇంకెంత ఆలోచన కలిగి యుంటారు! నిజముగా నిస్సహా యులైన విధవరాండ్రను గౌరవించి ఆచరించాలి అపొ.పౌలు బోధించాడు (1తిమో 5:3-5).

ఆదిమ సంఘములో విధవ రాండ్రుం డిరి. వారిని నాటి క్రైస్తవులు ఆదుకొనిరి. నేడు కూడా అది సరియే. విధవ రాండ్రను, అనాథలను ఆదుకొనక పోతే మనం పవిత్రమైన భక్తిగలవారము కాదు. "దేవునియెదుట పవిత్రమను నిష్కళంకము నైన భక్తి యేదనగా దిక్కులేని పిల్లలను, విధవరాండ్రను. తమ యిబ్బందిలో పరా మర్శించుటయు, ఇహలోక మలినము తనకంటకుండ తన్ను తాను కాపాడు కొనుటయునే" (యాకోబు 1:27).

బోయజు యొక్క మంచి తనము గూర్చి ప్రస్తావించి నయోమి విధవ రాండ్రను ఆదుకొనుటలో యున్న ఆశీర్వాదమును గూర్చి మనకు బోధించినది. మనము విధవరాండ్రును ఆదుకొన్నప్పుడు, బ్రతికియున్నవారిని, చనిపోయిన వారిని కూడా ఉపకారము చేయుచున్నాము!!

**-గ్లెన్‌కోలీ**



# బర్నబా వలె యుండుము

## (Be like Barnabas)

***- Patrick Morrison***

బైబిలులోని గొప్ప వ్యక్తులలో బర్నబా ఒకడు. అతడు ఎంత ప్రోత్సాహపరచేవాడంటే అపొస్తలులు అతని పేరునే మార్చేసారు. "కుప్రలో పుట్టిన లేవీయుడగు యోసేపు అను ఒకడుండెను. ఇతనికి అపొస్తలులు హెచ్చరిక పుత్రుడు అను అర్థమిచ్చు బర్నబా అను పేరు పెట్టియుండిరి" (అపొ.కా. 4:36).

బర్నబాను గూర్చి ఏ సందర్భ ములోనైనను మనము చదివిన యెడల అతడు సహోదరులను ప్రోత్సాహించు చున్నట్లు చూడగలము. మొదటి శతాబ్దపు క్రీస్తుసంఘానికి ఇతడు ఎంత ప్రయోజ కుడో! నేటి సంఘములో అనేకులు బర్నబా వలే యున్నట్లయిన సంఘము యొక్క స్థితి ఎట్లుండునో గదా?

సహోదరులలో తప్పులెన్నుట చాలా సులభమే, వారి పొరబాట్లను భూతద్దములో చూపించుట సులభమే, అట్లు గాక మన శక్తి సామర్థ్యములను ప్రోత్సాహపర్చుటలో వినియోగించితే ప్రభువు కొరకు ఎన్ని ఆత్మలను సంపాదించగలమో ఆలో చించుము. అంతగొప్ప హెచ్చరిక పుత్రునిగా బర్నబా ఎట్లయ్యాడు? మనమతని అనుకరించు నట్లు అతడేమి చేసాడో గమనించుము:

అవసరాలలో యున్న వానిని ఒకని కనుగొని అతనికి సహాయ పడుము. క్రొత్తగా క్రైస్తవులైన వారు గొప్ప అవుసరాలలో యుంటే, బర్నబాయును అతనిలాంటి మనస్సు గలవారును ఆ సమయాన్ని సద్విని యోగం చేసుకొన్నారు. "అతడు భూమి గలవాడై యుండి, దానిని అమ్మి, దాని వెల తెచ్చి అపొస్తలుల పాదముల యొద్ద పెట్టెను" (అపొ.కా. 4:37). అతని ఉదార స్వభావమును ప్రజలు గమనించారు. అతని వలె వారును దేవుని కుటుంబ ములో భాగము కావాలనుకున్నారు. ఈ అస్థి నాది, దానిని నేనెందుకు ఇతరులకు పంచి పెట్టాలి? యని బర్నబా తలంచి యుంటే? బర్నబాలాంటి ఉదార స్వభావులు లేకపోతే మొదటి శతాబ్ధము లో సంఘము అంతత్వరితగతిని అభివృద్ధి జెందియుండునా?

తార్సువాడైన సౌలు ప్రభువు

యొక్కయు ఆయన ప్రజల యొక్కయు గొప్ప శత్రువు. అతడు ఆదిమసంఘ మును ఘోరముగా హింసించు చుండెను (అపొ.కా. 8:3). అతడు అనుచరుడా యెను. త్వరలోనే మార్పు జెందెను, క్రీస్తు అయితే సహోదరులు అతని గూర్చి మొదట శంకించిరి. సంఘములో ఏదోలాగున ప్రవేశించి క్రైస్తవులను హింసించుటకు అట్లు చేయుచున్నా డేమో యని క్రైస్తవులు భయపడిరి (అపొ.కా. 9:36). అయితే సౌలు నిజముగా మార్పుజెందాడని బర్నబా నమ్మాడు. క్రొత్తగా క్రైస్తవుడైన సౌలును బర్నబా అపొస్తులులకు పరిచయము చేసాడు (అపొ.కా. 9:27). సౌలును బర్నబా కూడా అంగీకరించి యుండక పోతే? గొప్ప సువార్తికుడైన పౌలును సంఘము కోల్పోయివుండునా?

పౌలును బర్నబాయును మొదటి సువార్త దండయాత్ర జరిపిన తరువాత వారు అన్యజనుల మధ్యచేసిన సువార్త పనిని గూర్చి తెలియుజేయుటకు అపొస్తలుల యొద్దకు తిరిగివచ్చిరి. వారు మరల సువార్త యాత్రకు బయులు దేరకముందు బర్నబా మార్కును తనతో కూడ తీసికొని వెళ్లుటకు కాంక్షించాడు. అందుకు పౌలు తీవ్రముగా వ్యతిరేకిం చాడు. అందువలన పౌలు, బర్నబాలు ఎవరిదారిన వారు సాగిపోయారు (అపొ.కా. 15:39).

ఇంతకుముందు మార్కు పౌలు, బర్నబాలతో సువార్త యాత్రలో పాల్గొన్నాడు. గాని మనకు తెలియని కారణము వలన అతడు వెనుదిరిగి పోయాడు. అయితే బర్నబా ఆ యువకునికి ఇంకొక తరుణం ఇద్దామను కొన్నాడు. అయితే పౌలు, మార్కు యెడల తన అభిమానాన్ని కోల్పోయాడు. అయినను తదుపరి మార్కు పౌలుకు గొప్ప సహాయకుడై యున్నట్లు మనము చూడగలము (2తిమో 4:11).

మార్కు యొక్క పొరబాటు వలన బర్నబా కూడా అతని నిర్లక్ష్యముచేసి యుంటే ఏమయ్యేది? మార్కుకు ఇంకొక తరుణం ఇద్దాం అని అనుకొని యుండకపోతే యేమి జరిగేది?

బర్నాబా యొక్క జీవితంలో జరిగిన ఈ సంఘటనను గూర్చి దేవుడు తన గ్రంథములో మనకు తెలియ జేసినందున దేవునికి వందనములు. మనకు సమయము దొరికినప్పుడెల్లా సహోదరులను ప్రోత్సాహించెదము గాక! గొప్ప బోధకులుగా యుండే శక్తి మనకు లేక పోవచ్చును, గాని మనలో ప్రతివాడు ఒక బర్నబా వలె యుండ గలము!!

–పేట్రిక్ మోరిసన్

# జ్ఞానురాలు తన యిల్లు కట్టుకొనును

# (Wise woman Builds her House)

***- Meredith Lippe***



"జ్ఞానురాలు తన యిల్లు కట్టుకొనును, మూఢురాలు తన చేతులతో తన యిల్లు ఊడబెరుకును" (సామెతలు 14:1). ఈ సామెత నన్ను చాల ఆకర్షించినది. గాని నేనొక భార్య, తల్లి అయ్యేవరకు అది నా హృదయమును అంతగా తాకునని నేనెన్నడు ఊహించ లేదు. నీవొక భార్యవైనా, తల్లివైనా కాకపోయినా, నీ వయస్సు ఎంత యున్నా ఈ వచనం మన హృదయాలకు దగ్గరగా యుండాలి. ఈ లోక గృహములో యుంటూ పరలోక గృహానికి చేరుకొనడానికి యిది మనలను నడిపించును.

క్రైస్తవ స్త్రీలుగా, భార్యలుగా, తల్లులుగా మన యిండ్లలో సంతోషము, ఆనందము వుండునట్లును అవి క్రీస్తుకు కేంద్రముగా యుండునట్లు మనం ప్రయత్నించాలి. మనం జాగ్రత్త గా లేకపోయినా, క్రీస్తును సన్నిహితంగా ఉంచక పోయినా, మన క్రియల వలన మన సొంత యింటినే పాడు చేసికొనే శక్తి మనలో యున్నదని ఈ లేఖనభాగం ఆ భయంకర సత్యాన్ని తెలియజేయు చున్నది.

క్రీస్తుకు కేంద్రమైన గృహముగా యుండాలంటే యేమిచేయాలి? మన యిల్లు ప్రార్థనతో నిండినదైయున్నదా? మన యింటిలో అన్నిటికంటే ఎక్కువగా బైబిలును చదువుచున్నామా? అతిథులను సాదరముగా స్వాగతించుచున్నామా? భార్యలుగా, తల్లులుగా మన ద్వారా ప్రకాశించు వెలుగు మన యిల్లంతయు నింపునని గ్రహించుకోవాలి. "మనుష్యులు దీపము వెలిగించి

మంచము క్రింద పెట్టరు గాని అది యింటనుండు వారందరికి వెలుగిచ్చుటకై దీపస్థంభము మీదనే పెట్టుదురు'' (మత్తయి 5:15).

మనలోనుండి వచ్చు వెలుగు దేవునితో నడుచుటవలన పున:ప్రకాశించును. అయితే ఆయన నుండి దూరమగుచున్నప్పుడు మన వెలుగు మసకబారును గదా. మనం ఆత్మీయ ంగా ప్రకాశింపకపోయినప్పుడు అప వాదికి చోటు లభించును.

**''జ్ఞానురాలు తన యిల్లు కట్టుకొనును''** తనకున్నదంతయు దేవుని వలననే కలిగినదని జ్ఞానురాలు ఎరుగును. జ్ఞానురాలు ఈలోకభోగ ములు నిమిత్తము యిల్లు కట్టదుగాని నిత్యం ఆనందము నిమిత్తము ఆత్మీయ ముగా తన యింటిని తీర్చిదిద్దును. ఆమె నమ్మకమైన క్రైస్తవ స్త్రీగా గుర్తింపు పొందగోరును. ఆమె తన భర్తను, బిడ్డ లను ప్రేమించుచు ప్రతి దినము లేచును. తద్వారా తన యింటిని మరింత పటిష్టము చేసికొనును. ఆమె ప్రభువుతో సంభాషించుట వలన తన శక్తిని నూతనముగా పొందును. తన యిల్లు కట్టుకొనే జ్ఞానవంతురాలు ప్రభు వును రక్షకుని ఘనపరచుటకే తన జీవితము నుపయోగించును.

**''మూఢురాలు తన చేతులతో ఊడబెరుకును.** జ్ఞానురాలు కు కేవలము భిన్నముగా మూఢురాలు ప్రవర్తించును. తన చేతులతో అన్నప్పుడు ఆమె బుద్ధి పూర్వకముగా విచ్ఛిన్నము చేయు క్రియలను సూచించును. ఆమె స్వంతక్రియల ద్వారా సువార్త వెలుగును ప్రకాశింపకుండ జేయును. తన భర్తతోను, బిడ్డలతోను చేయు సంభాషణలో ప్రేమ కనబడ కుండును. సణుగులుగొణుగులతో ఆమె ప్రవ ర్తించును. తన స్వార్ధ ప్రవర్తన వలన పరిచర్య చేయలేక పోవును. ఒక్కోసారి అదుపులేని కోపబుద్ధివలన తన తన యిల్లు కట్టుబడుట కంటే, చెడగొట్ట బడుట జరుగును. ఆమె యొక్క వెలుగు కొద్ది కొద్దిగా తగ్గి పోవును. ఆమె యొక్క బలహీనతలను సాతాను ఎరుగును గనుక, వాని యొక్క బాణములు ఆమె వైపు వేయ బడును. క్రీస్తులో ఆమె నాటబడక యున్నందున, ఆ బాణములు ఆమె గృహమును కూలద్రోయును.

నీవు ఏ పరిస్థితిలో యున్నా, నీ గృహములో వెలుగును ప్రకాశింప జేయగలవు. యేసుక్రీస్తు వైపు తిరిగి ఆయన వాక్యప్రకారము జీవింప నిశ్చ యించుకొనిన యెడల ఆయనలో యున్న వెలుగును మరింత ప్రజ్వరిల్ల జేయగలవు. ఆయన నిన్ను నడిపించును, నీకు సహాయము చేయును మరియు అందరికీ కనబడు లాగున నీ గృహమును వెలిగింప జేయును.

**–మెరిడిత్ లిప్పీ**

# దెబోరా నుండి యేమి నేర్చుకొనగలము?

## (What can we learn from Deborah?)

***- Bill Boyd***



న్యాయాధిపతుల గ్రంథము 4వ అధ్యాయములో దెబోరా మనకు పరిచయము చేయబడ్డాది. ఆమె యొక ప్రవక్త్రి. భార్య మరియు న్యాయాధిపతి (న్యాయా4:4). ఆమె యొక్క ప్రాధా న్యతలను ఈ పాత్రలు తెలియజేయు చున్నవి. ఒక ప్రవక్త్రిగా దేవుని యెడల బాధ్యతగలది. భార్యగా తన భర్తకు, కుటుంబానికి బాధ్యతగలది. ఒక న్యాయాధిపతిగా తన ప్రజల యెడల బాధ్యతగలదియై యుండెను.

దెబోరా ఒక బోధకురాలు కాదు. తనకు లేని అధికారమును తాను చెలాయించలేదు. అన్ని విషయముల లోను ఆమె అణకువ గలది. సిగ్గుల గొంటిది, సౌమ్యురాలు. అంతరంగిక శాంతిగలదియై తగురీతిగా లోబడి యుండెను. 1 తిమోతి 2:9-15లో చెప్పబడిన భక్తిగల స్త్రీవలె ఆమె విశ్వాసముగల స్త్రీ గనుక, పరిశుద్ధత గలదియై శక్తిమంతురాలై యుండెను.

### న్యాయాధిపతిగా దెబోరా

దెబోరా చట్టములను చేయలేదు. న్యాయాధిపతిగా దేవుని శాసనములను ప్రజలు తమకు తాము వర్తింప జేయుటకామె సహాయము చేసెను. యేసుక్రీస్తువలే బోధించుచు ఆమె గ్రామాలకు తిరుగలేదు గాని ఆమె సరళ వృక్షము క్రింద కూర్చున్నప్పుడు తీర్పు కొరకై ప్రజలు తన యొద్దకు వచ్చు

చుండిరి (న్యాయా 4:5). పురుషులు వాక్యమును ప్రకటించి ప్రార్థించాలని దేవుడు కోరుచున్నారు (1తిమోతి 2:8). పురుషులు ఈ పనిని చేయకపోతే తామే చేయగలమని కొందరు స్త్రీలు తలంచు దురు. అయితే దెబోరా అటువంటికాదు.

సీసెరాను ఎదురించుటకు బారాకు మనుష్యులను నడిపించక పోయినప్పుడు, ఆ పురుషులను దెబోరాయే నడిపించు టకు ప్రయత్నించలేదు. ఒక ప్రవక్త్రిగా తాను దేవుని చిత్తమును బాగుగా ఎరిగినదై యుండెను. ఆమె బారాకును పిలువనంపించి అతనిని హెచ్చరించెను. దేవుడు చెప్పిన దానిని బారాకు చేయ కుండుట వలన బహుగా నిందించబడి యుండెను. అయిత దెబోరా తనతో కూడ వచ్చిన యెడల అతడు వెళ్లెదననెను (న్యాయ 4:6–9).

దెబోరా దేవుని స్త్రీయని అతడెరిగి యుండెను. బారాకు దెబోరా మీద ఆధారపడుట దేవుని మీద ఆధార పడుటయే. అందువలనే హెబ్రీ 11:32లో విశ్వాసవీరులు పట్టికలో అతని పేరు చేర్చబడి యున్నది. జ్ఞానియైన వాడు జ్ఞానముగల స్త్రీ తన వెంట వుంటే విలువను గ్రహిస్తాడు. అతనికి సేనాధి పతిగా యుండుటకు దెబోరా బారాకు వెంట వెళ్లలేదు గాని సహాయకారిగా మాత్రమే యుండెను.

దేవుని ప్రణాళిక చొప్పున బారాకు పదివేలమందిని వెంటబెట్టుకొని తాబోరు కొండ మీద నుండి దిగి వచ్చెను. యిది చూచి సిసెరా కిద్రోమ లోయకు బయలు వెళ్లెను. దేవుడు కలుగజేసిన తుఫాను వలన ఆ నది ఉప్పొంగెను. సీసెరా యొక్క రథములు పనికిరానివాయెను. బారాకును అతని సేనలును కొండపై నుండి వారి మీదికి వచ్చినప్పుడు కన్నానీయులు భయపడి పారిపోయిరి. నాశనము గావించబడిరి. బారాకు రాజు కాదు గాని అతడు కానాను రాజులతో పోరాడుటకు జనులను నడిపించెను (న్యాయాధి 5:19).

**విజయగీతము**

ఇశ్రాయేలీయులకు దెబోరా ఒక విజయ స్తోత్రగీతమును అనుగ్రహించెను. వారిని రక్షించుటకు ఆ దినమున దేవుడే కలుగ జేసికొనెను. దెబోరా కలుగ జేసికొనువరకు ఇశ్రాయేలీయుల అణగద్రొక్కబడిన వారైరి (న్యాయాధి 5:6–11). తాబోరు కొండపై నుండి దెబోరా బారాకును పురిగొల్పెను (న్యాయా 5:12–19). సీసెరా యొక్క రథములు కొట్టుకొని పోవునట్లు దేవుడు గొప్ప ప్రళయమును వారి మీదికి రప్పించెను. కనానీయుల అధిపతియైన సీసెరాను యూదురాలు అయిన స్త్రీ హతము చేసెను. న్యాయాధిపతుల 5:24–26లో ఆయె యొక్క ఉదంతము ఇట్లు తెలియజేయబడినది: “కనానీయుడైన హెబెరు భార్య యాయేలు స్త్రీలలో దీవెననొందును. అతడు దాహమడిగెను,

ఆమె పాలు తెచ్చి యిచ్చెను. సర్దారులకు తగిన పాత్రతో మీగడ దెచ్చి యిచ్చెను. ఆమె మేకును చేతపట్టుకొనెను. పనివాని సుత్తెను కుడి చేత పట్టుకొని సీసెరాను కొట్టెను. వాని తలను ఆమె పగుల గొట్టెను. ఆమె అతని తలను సుత్తితో కొట్టగా అది పగిలెను'' (న్యాయా 5:24-26).

సీసెరా యొక్క మరణగీతమును దెబోరా ఇంకా ఇట్లు గానము చేసెను : "అతడు ఆమె కాళ్ల యొద్ద కృంగిపడెను. అతడెక్కడ కృంగెనో అక్కడనే పడి చచ్చెను'' (న్యాయాధి 5:27-28). యెహోవా నీ శత్రువులందరు అలాగుననే నశింతురు. ఆయనను ప్రేమించువారు బలముతో ఉదయించు సూర్యునివలె నుందురు" అని దెబోరా పాడెను (న్యాయా 5:31).

బారాకుకన్న దెబోరానే ప్రజలు హర్షింతురు. ఆమె వహించిన పాత్రను బట్టి కాదు గాని దానిని ఆమె ఎట్లు వహించెనో దానిని బట్టి హర్షితురు. దెబోరా వంటి స్త్రీలు మన సంఘములలో యున్నారు. బోధకులు హితబోధ చేయు నట్లు వారు సువార్తికులను ప్రోత్సాహింతురు. అవసరమైన సంగతులను వారు సంఘ పెద్దలు దృష్టికి తెచ్చుదురు. చాలా సంఘాలలో పురుషులకన్నా స్త్రీలే ఎక్కువ బైబిలు జ్ఞనము గలవారున్నారు. వారు భయముతో కూడి ప్రవర్తనను బట్టి తమ కుటుంబములను విశ్వాసముతో బలముగా యుంచగలిగారు (1పేతురు 3:2). వారి ప్రశాంతత, అణుకువ, విధేయత బలహీనత కాదుగాని అవే వారి బలము.

## సంఘములో స్త్రీల పాత్ర


క్రీస్తు సంఘములలో స్త్రీలను నాయకత్వపు స్థానములలో యుంచగోరు వారు, నిజానికి వారిని కించ పరచు చున్నారు. వారు స్త్రీలను, పురుషులను దేవుని గ్రహించుకొనరు. ఆయన రాజ్యములో గొప్పవాడు అందరికి పరిచారకుడని యేసు చెప్పారు (మత్తయి 23:11). పచర్యలో తరచు గొప్పవారు స్త్రీలే. సంఘములో పురుషులు నాయకత్వము వహించాలని దేవుడు కోరి యున్నారు (1 తిమోతి 2:8; 3:1). స్త్రీలను వారికి సహకారులుగా నియమించారు.

స్త్రీలు వినయ విధేయతలు అణుకువ కలిగి తమ నీతివంతమైన ప్రవర్తన వలన బహు బలమైన వారుగా యుండాలని దేవుని ప్రణాళికయై యున్నది. భక్తిగల స్త్రీలు తమ సహచారులుగా యున్నప్పుడు పురుషులు ధైర్యములోను, విశ్వాసములోను బలవంతులగుదురు. మన సంఘములో యున్న ఆత్మీయ దెబోరాల కొరకు దేవునికి స్తోత్రము. విశ్వాసులైన పురుషులు వారి విలువను గుర్తించి, ఘనపరచవలెను.

**– బిల్ బోయెడ్**

# కీడు చేయుటకు త్వరపడి పరుగులెత్తు పాదములు
# (Feet that be swift in Running to Mischef)

***- Tommy Hicks***



నవనాగరిక ప్రపంచము అంతయు నరకమునకు పోవుటకు వడి వడిగా పరుగులెత్తుచున్నది యని ఒక బోధకుడు వర్ణించాడు. వారి పాదములు కీడు చేయుటకు త్వరితగతిని పరుగులెత్తు చున్నవి యని సొలొమోను వివరించాడు. వారి గమ్యము నరకము (సామె 6:18).

కీడుచేయుటకు పరుగులెత్తే ఈ పాదముల వలన ప్రపంచమంతా గొప్ప రద్దీయేర్పడినది. దుష్టత్వమే, దుష్క్రియ యే వారి ముఖ్యఉద్దేశ్యము. ఈ లోకంలో సంభవింపని దుష్క్రియ యేమైనా ఉన్నదా అంటే అట్టి దానిని కనుగొనడం అసంభవం. స్వలింగ సంపర్కము (Homo Sexuality), ఏకలింగ వివాహము (Same sex marriage) మొదలగునవి ఇప్పుడు కొన్ని దేశాల్లో చట్టబద్ధమైనవి మరియు అవి ఆయా దేశాల్లో ఇప్పుడు సహజం! గనుక మిగతా జనాభా కూడ వాటిని అంగీక రించాలని వారు కోరుదురు (లేవీకాండము 20:13;1కొరింధి 6:9,10; 1తిమో 1:10 చదువుము). పైన జెప్పబడిన దుష్క్రియ లను అంగీకరించని వారిని ఈ విషయాల్లో బలవంతము చేయుట జరుగుచున్నది.

మొదట్లో కీడు చేయుటకు త్వర పడి పరుగులెత్తు పాదములు నెమ్మదిగా అడుగులు వేయుదురు. ఆ పాదములు రాటుదేరిన అక్రమకారులకు చెందినవి. సంవత్సరముల తరబడివారు, తమ అక్రమములకు ఆకర్షణ, రొమాన్స్ అను రంగుపూసి యున్నారు. వారు వివాహేతర సంబంధములు, వ్యభిచారము మొదలగు నవి సహజసిద్ధమైన కోరిక లని చెబుతుయున్నారు (హెబ్రీ 13:3; గలతీ 5:9-21). అయితే "కీడు మేలనియు,

మేలు కీడనియు చెప్పుకొని చీకటి వెలుగనియు, వెలుగు చీకటనియు ఎంచుకొను వారికి శ్రమ"యని దేవుని వాక్యము చెప్పుచున్నది (యెషయా 5:20).

మిగతా హేయకరమైన దుష్క్రియలను చేయుటకు అనేకుల పాదములు పరుగిడుచున్నవి. ఈలోక మంతయు నేరములతో నిండి యున్నది. దొంగతనములు, దోపిడీలు, అల్లరులు, విధ్వంసములు మొదలైనవి మన దిన పత్రికలు, టెలివిజన్లు నిండా యున్నవి. (నిర్గమ 20:15; 2 పేతురు 2:13; రోమా 3:16ను చూడుము). ఏదైనా దుష్టత్వమున్నదంటే ఈ లోకము దానిని గూర్చి అత్యాశ కలిగి యున్నది. మరియు అది చెప్పలేనంత త్వరిత ముగా వ్యాపించుచున్నది. (కీర్తన 14: 31; 1తిమోతి 1:8-10 చూడుము). ఈ దుష్క్రియల పట్టిక అంతులేని దైనట్లున్నది. గాని వాటిలో ఏదీ క్రొత్తది కాదు.

"మునుపు ఉండినదే ఇక ఉండబోవునది; మునుపు జరిగినదే ఇక జరుగబోవునది; సూర్యుని క్రింద నూతనమైనది ఏదియులేదు'' అని సొలొమోను చెప్పాడు (ప్రసంగి 1:9). యిది యదార్థము గనుక మనుష్యుడు గతం నుండి పాఠములు నేర్చుకొన వచ్చును. తత్ఫలితముగా దుష్టతలంపులు, దుష్కార్యములు చేయకుండా నిరోధించుకో గలడు. గాని అట్లు అతడు చేయడు.

"గతాన్ని గుర్తుంచుకొనని వారు దానిని పునరుద్ధరించుటకు శపించబడినవారు'' అని జార్జి సంతాయన యను నాస్తికుడు పలికాడు. సొలొమోను పరిశుద్ధాత్మావేశము వలన పలికితే సంతాయన అనుభవాన్ని బట్టి చెప్పాడు. అయినను మానవుడు నేర్చుకొనుటకు తిరస్కరించు చున్నాడు. అతడు గతాన్ని స్మరించగలిగితే తానెక్కడ వున్నాడో, అక్కడికి ఎలా చేరుకొన్నాడో, ఎక్కడికి పోవుచున్నాడో గ్రహించుకోగలడు.

నోవహు దినములు ఎంత భయంకరముగా యుండెనో తెలిసికొనినను, నేటి లోకము ఎంత దిగజారి పోయిందో గమనించుటకు ఎట్టి ప్రయత్నము చేయబడుటలేదు. "నరుల చెడుతనము భూమిమీద గొప్పదనియు, వారి హృదయముల యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డదనియు యెహోవా చూచెను" (ఆది.కా. 6:5). నేడు కూడ దేవునికి ఈలోకము అట్లే కనబడును.

ఆ వచనములోను, ''కీడు చేయుటకు త్వరపడి పరుగులెత్తుపాదములకును'' యున్న పోలికను గమనించుము. నాటి తరము వారు నేటి తరము వారు ఎందు నిమిత్తము పాడుచేయబడ్డారు? రోమా 1:19-32 వచనములలో దీనికి జవాబు మనకు

దొరుకును. "వారు దేవుని నెరిగియు ఆయనకు కృతజ్ఞతా స్తుతులు చెల్లింపలేదు గాని తమ వాదముల యందు వ్యర్థులైరి. వారి అవివేక హృదయము అంధకారమా యెను" (రోమా 1:21,22). "మరియు వారు తమ మనస్సులో దేవునికి చోటియ్యనొల్లకపోయిరి" (28వ). తత్ఫలితముగా చేయరాని కార్యములు చేయుటకు దేవుడు భ్రష్ట మనస్సుకు వారినప్పగించెను. అనేకులు ప్రతి ఆదివారము ఆరాధనకు వెళ్లుదురు. అప్పుడప్పుడు బైబిలును చదువుదురు. వారికేమి జరిగినది?

అబద్ధమునకు జనకుడును, మోసగాడునైన సాతాను మానవులను ద్వేషించుట దేవునికి అసంభవము అనే అసత్యమును ప్రచారము చేయు చున్నాడు. ఆయన ప్రేమయై యున్నాడు. ఆయన ప్రేమ నుండి మనలను ఏది ఎడబాపదు అని అపవాది వారిని నమ్మించు చున్నాడు (1యోహాను 4:8; రోమా 8:37-39). తదుపరి ఆయన కృపవలన మానవుడు చేసినదంతయు ఆయన ఉపేక్షించునని చెప్పుచున్నాడు (ఎఫెసీ 2:8-10).

దేవుని ప్రేమను ఏ మానవుడు పూర్తిగా గ్రహించుకొనలేడు, నిజమే, అయినను ఆయన ప్రేమకు కూడ పరిమితులున్నాయని మనం గ్రహించాలి. (1యోహాను 2:15-17). దేవుడు అసహ్యించుకొను కొన్ని సంగతులున్నవి. (ద్వితీ 9:28; 12:31; 16:22; మలాకీ 2:16; జెకర్యా8:17; యెషయా 61:8 మొదలగునవి). అంతే కాదు దేవుని ప్రేమించుచు ఆయన చిత్తము జరిగించ ప్రయత్నించువారు కూడా అసహ్యించు కొనవలసిన సంగతులున్నవి. "నీ ఉపదేశము వలన నాకు వివేకము కలిగెను. తప్పు మార్గములన్నియు నాకు అసహ్యములాయెను" (కీర్తన 119:104).

అందువలననే దావీదు దేవుని కిష్టుడాయెను (అపో.కా. 13:22). "దేవుని ప్రేమించు వారలారా, చెడుతనమును అసహ్యించుకొనుడి"యను మాటను దావీదు అనుసరించాడు (కీర్తన 97:10). దేనిని ప్రేమించాలో దేనిని ద్వేషించాలో ఆమోను మనకు వివరముగా తెలియజేసాడు : "కీడును ద్వేషించి మేలును ప్రేమించుడి" (ఆమోసు 5:15). సామెతలు 6:16 - 19లో దేవునికి అసహ్యమైన ఏడు సంగతులను గూర్చి వ్రాసాడు. వాటిలో కీడు చేయుటకు త్వరపడి పరుగులెత్తు పాదములు ఒకటి. నేడు మానవులు దేవుడు ప్రేమించు వాటిని ప్రేమించి, దేవుడు ద్వేషించు వాటిని ద్వేషించిన యెడల ఆయన మనలను గూర్చి సంతోషించును. ఈ లోకము నివాస యోగ్యమైనదగును మరియు అనేక ఆత్మలు సంఘముతో చేర్చబడుదురు.

**- టామీ హిక్స్**

# ఎస్తేరు - ప్రసంగ మాలిక

## (Esther)

*- Joshua Gootam*

**పరిచయం :**

★ పాత నిబంధనలో ఎస్తేరు గ్రంథము అందమైన గ్రంథము. సాహసోపేత ప్రేమ కథ నవలగా చదువువారులు దీనిని ఇష్టపడుదురు మరియు ఉత్కంఠ గ్రంథము.

★ ఇండియాను గూర్చి రెండు సార్లు సంబోధించబడినది (ఎస్తేరు 1:1; 8:9)

★ "దేవుడు అను పదము యెహోవా అను పదము ఈ పుస్తకమంతటిలో ఎక్కడను కనపబడదు.

★ యేసయ్యగూర్చి గాని లేక ఆరాధన లేక పరలోకము లేక నరకమును గూర్చి ఏమియు వ్రాయబడలేదు. ఎటువంటి మత సంబంధమైన విషయములను గూర్చి తెల్పబడలేదు.

★ ఎస్తేరు గ్రంథము బైబిల్లో ఎందుకు ఉంచబడెనో మనకు ఆశ్చర్యము కలిగించును. మార్టిన్ లూథర్ ఈగ్రంథమును తిరస్కరించెను.

★ ఏదియేమైన తన ప్రజలకు దేవుని కాపుదలను ఇది బయలు పరచు చున్నది.

★ నాటకీయమైన పరిస్థితుల మధ్య ఎస్తేరు పర్షియా యొక్క రాణిగా చేయబడెను.

**ఎస్తేరు అను పేరు**

★ హదస్సా అనునది ఆమె యొక్క హెబ్రీ నామము. దీనియర్ధం పరిమళ వాసనగల పుష్ప వృక్షము.

★ "ఎస్తేరు అనునది పెర్షియా నామము. దీనయర్థము దాచబడిన సంగతి"

★ దేవుడు అను మాట ఇందులో కనబడనప్పటికీ కొన్ని చోట్ల ఆయన తన్నుతాను బయలుపరచుకొనెను.

★ పాత నిబంధన అంతయు మనకు బోధకలుగు నిమిత్తము వ్రాయబడినది (1 కొరింథీ 10:11; రోమా 15:4).

★ ఎస్తేరు గ్రంథము నుండి మనము చాలా పాఠములు నేర్చుకొనగలము.

★ ఈ గ్రంథములో కనబడు నలుగురు ప్రముఖమైన వ్యక్తులు. రాజు, రాణియైన ఎస్తేరు, మొర్దెకై, హామాను.

**ఈ గ్రంథములో మరుగు చేయబడిన కొన్ని విషయములు:**

★ దేవుడు లేక యెహోవా అను మాట దీనిలో కనబడనప్పటికి, "YHWH" అను పదము హెబ్రీ కోడ్ అయిన E.D.L.Sలో దీనిని వ్రాయబడెను.

ఈ స్టోరీలో ప్రతీ అడుగులోను దేవుని హస్తము మనము చూడగలము.

**ఎస్తేరు యొక్క (Identity) గుర్తింపు మరుగు చేయబడినది.**

★ రాజైన నెబుకద్నెజరు చేత బబులోనుకు చెరగా తీసుకొని రాబడిన యూదలలో ఈమె ఒకతె.

★ యూదులు తిరిగి తమ స్వదేశమనకు వెళ్ళుటకు కోరెషు అనుమతి నిచ్చి నపుడు, ఆమె తన పినతండ్రియైన మొర్దెకైతో బబులోనులోనే ఉండి పోయెను.

★ అమె అనాథ గాని మొర్దెకై చేత ఆమె దత్తత తీసుకొనబడినది.

★ రాణిగా తాను చేయబడిన సందర్భ ములో తనను గూర్చిన గుర్తింపును చెప్పవద్దని మొర్దెకై ఆమెతో చెప్పెను (ఎస్తే 2:10).

**మొర్దెకై యొక్క గుర్తింపు మరుగు చేయబడినది.**

★ రాజు యొక్క ఏదో యొక ఉద్యోగిగా ఉండి, ద్వారము దగ్గర అతడు ఉండెను.

★ హామానుకు ఎందుకు వంగి నమస్క రించుట లేదని అడగబడినపుడు నేను యూదుడను అని బయలు పరచుకొనెను (ఎస్తేరు 3:1-4).

**హామాను గుర్తింపు దాచబడినది.**

★ ఇతడు అమాలేకీయుడు

★ ఇతడు అగాగేయుడు (ఎస్తేరు 3:1).

★ అగాగు సంతతివాడు (1 సమూయేలు 15:20)

★ అమాలేకీయులు ఎదోము యొక్క సంతతివారు (ఏసావు)

★ ఇశ్రాయేలీయులు ఐగుప్తు నుండి స్వతంత్రులై వచ్చి, రెఫీదేములో దిగినపుడు అమాలేకీయులు మొదటసారి ఇశ్రాయేలీయులతో యుద్ధము చేసిరి (నిర్గమ 17:8-14).

★ అమాలేకీయులను భూమి మీద నుండి తుడిచివేయుదునని ప్రభువు ప్రతిజ్ఞ చేసెను (నిర్గమ 17:14)

**దేవునికి అమాలేకీయులకు మధ్య యుద్ధము దాచబడినది.**

★ అమాలేకీయులను నాశనం చేయు మని, మరియు వారిని పూర్తిగా తుడివేయుమని ప్రభువు సౌలు రాజుకు ఆజ్ఞాపించెను (1 సమా 15:2-3).

★ అయితే సౌలురాజు అగగురాజును ప్రాణముతో పట్టితెచ్చెను.

★ హామాను అగగు సంతతివాడు (ఎస్తేరు 3:11)

★ మొర్దెకై ఒక బెంజామీనీ నీయుడు మరియు సౌలురాజు యొక్క సంతతి వాడు (1 సమూ 9:1-2)

★ దావీదు అబ్షాలోము నుండి పారిపోయినపుడు ఏ షిమీ అయితే

దావీదును శపించెనో ఆషిమీ కుమారుడు మొర్దెకై (2సమూ 16:5–13).

★ మొర్దెకై హామానుకు వంగి నమస్క రించుటకు తిరస్కరించెను. గనుక హామాను అసూయతో మొర్దెకైను చంపుటకు ఆలోచించెను. (ఎస్తేరు 3:2–4)

**మొర్దెకై :**

మొర్దెకై అనగా (a little man) ఒక చిన్న మనిషి, సౌలు చేయకుండ వదిలి వేసిన పనిని ఇతడు సంపూర్తి చేసెను.

**దేవునికిని సాతానునకును మధ్య యుద్ధము దాచబడినది.**

★ హమాను మొర్దెకై తనకు మ్రొక్కాలని అనుకొనెను.

★ క్రీస్తు తనకు మ్రొక్కాలని అపవాది అనుకొనెను (లూకా 4:5–8)

★ చివరకు దేవునిదే విజయము

**నాశనమునకు ముందు గర్వము నడుచును (సామెతలు 11:2; 16:18)**

★ హమాను రాజు చేత హెచ్చించ బడెను. తనకు తాను గొప్పవాడినని తలంచెను. రాజు విందుకు పిలిచినందుకు ఎక్కువగా ఉప్పొంగి పోయెను (5:8–14)

★ అతని భార్య యూదులను గూర్చి ఇతనిని హెచ్చరించెను (ఎస్తే 7:14).

**మనుష్యుడు ఏమి విత్తునో దానినే కోయును (గలతి 6:7–8).**

★ మొర్దెకైని వ్రేళాడదీయుటకు ఉరి కొయ్యను హామాను సిద్ధంచేసెను (ఎస్తేరు 6:1–16)

★ వెనుక దేవుడు పనిచేసెను.

**ప్రజలను రక్షించుటకు నీవు జీవిత ములో సాహసమును కలిగి యుండ వలెను.**

★ ఎస్తేరు అదే చేసినది (4:10–17)

★ ప్రార్థనతోను, ఉపవాసంతోను ఎస్తేరు మొదట దేవుని యొద్దకు వెళ్ళెను.

★ తదుపరి రాజ సముఖమునకు ఆమె వెళ్ళెను.

**శరీరాశలను సిలువ చేయవలెను.**

★ ఎస్తేరు హమాను యొక్క పదిమంది కుమారులను కనుగొని వారిని ఉరి తీయించెను. వారి పేర్ల యొక్క అర్థములు శరీరాశలు.

★ మనము శరీరాశలను సిలువ వేయవలెను (కొలస్స 3:5–8)

**ముగింపు :**

★ ఎస్తేరు నుండి చాలా పాఠములు నేర్చుకొనవచ్చును.

★ దేవుడు కనబడడు, అయితే తన ప్రజలను రక్షించుటకు ఆయన పనిచేయును.

★ చెడు మీద మంచికి కలుగు విజయమును పండుగ చేసుకుందాం

**– జాషువా గూటం**

# పరలోకాశీర్వాదము

## (The Blessing of Heaven)

*- Wayne Jackson*

మనం ప్రస్తుతమున్న ప్రదేశము నుండి పరలోక రహస్యములను గ్రహించు కొనలేకపోయినను, పరలోకాశీర్వాదము లను గూర్చి బైబిలు చెప్పుదానిని తప్పక గ్రహించుకొనవచ్చును.

**1. ఇహలోక సంబంధమైన సమస్య లను వీడి పరలోకము ఒక విశ్రాంతి పొందు ప్రదేశము.** "ఇప్పటి నుండి ప్రభువు నందు మృతి నొందు మృతులు ధన్యులని వ్రాయమని పరలోకమునుండి యొక స్వరము చెప్పగా వింటిని, నిజమే వారు తమ ప్రయాసములు మాని విశ్రాంతి పొందుదురు. వారి క్రియలు వారివెంట పోవునని ఆత్మ చెప్పుచున్నాడు" (ప్రక 14:13). "కాబట్టి మనలో ఎవడు పడిపోకుండ ఆ విశ్రాంతిలో ప్రవేశించు టకు జాగ్రత్తపడుదము" (హెబ్రీ 4:11).

**2. పరలోకము కోతకోయు ప్రదేశము:**

మనము విధేయత చూపుచు జీవించు ప్రదేశము భూమి. ఇక్కడ కృషి చేస్తూ పరలోకంలో ధనం కూర్చుకోవాలి. అక్కడ అనుభవించాలి (మత్తయి 6:19). మనం పరలోక జనాభాను అభివృద్ధి చేయుటలో కృషి చేస్తే అక్కడ గొప్ప సంతోషము కలుగును (1 కొరింధీ 3:14).

**3. పరలోకము ఆనందమయు ప్రదేశము:**

క్రీస్తుకు నమ్మకముగా యున్నవారిని ప్రభువు చూచి, "భళా, నమ్మకమైన మంచి దాసుడా, నీవు ఈ కొంచెములో నమ్మక ముగా ఉంటివి. నిన్ను అనేకమైన వాటి మీద నియమించెదను, నీ యజమానుని సంతోషములో పాలు పొందుమని" చెప్పును (మత్త 25:21). పరలోకములో ప్రవేశించు వారందరు, దుష్టశక్తులపై తాము సాధించిన విజయం నిమిత్తం గొప్పగా సంతోషించెదరు (ప్రక 12: 12 బీ 19:17).

**4. పరలోకం నీతి గల ప్రదేశము:**

"గొర్రెపిల్ల యొక్క జీవ గ్రంథమందు వ్రాయబడిన వారే దానిలో ప్రవేశింతురు గాని, నిషిద్ధమేదైనను, అసహ్యమైన దానిని అబద్ధమైన దానిని జరిగించు వాడైనను దానిలోనికి ప్రవేశింపనే ప్రవేశింపదు" (ప్రక 21:27). "కుక్కలును

మాంత్రికులును, వ్యభిచారులును నర హంతకులును, విగ్రహారాధకులును, అబద్ధమును ప్రేమించి జరిగించు ప్రతివాడును వెలుపల యుండును" (ప్రక 22:15).

**5. పరలోకం బాధ్యత గల ప్రదేశము:**

యేమి చేయకుండా చేతులు ముడుచు కొని కూర్చునే ప్రదేశం పరలోకం కాదు. అక్కడ "ఆయన దాసులు ఆయనను సేవించుచు ఆయన ముఖ దర్శనము చేయుచుందురు" (ప్రక 22:4). యేసు చెప్పిన ఒక ఉపమానములో యజమాను డొకడు తన పదిమంది దాసులను పిలిచి వారికి పది మీనాల నిచ్చి నేను వచ్చువరకు వ్యాపారము చేయుడని చెప్పెను. ఆ యజమానుడు తిరిగి వచ్చి, వారి యొద్దలెక్క చూచుకొని, వారు సంపాదించిన నిష్పత్తిలో మరికొంత బాధ్యతను వారికప్పగించెను. (లూకా 19:17-19).

**6. పరలోకం ఒండొరులను గుర్తించి తిరిగి కలసికొనే ప్రదేశము:**

గోత్రకర్తలు మరణించి నప్పుడు వారు "తమ పితరుల యొద్దకు చేర్చబడిరి" (ఆది. కా. 25:8; 35:29). యాకోబు, దావీదులు తాము చనిపోయినప్పుడు తమ ప్రియులతో కలసికొందుమని తలంచారు. (ఆది. కా. 37:351; 2 సమూ 12:23).

"అనేకులు తూర్పునుండియు, పడమట నుండియు వచ్చి అబ్రాహాముతో కూడను, ఇస్సాకుతో కూడను, యాకోబుతో కూడను పరలోక రాజ్యమందు కూర్చుం దురని" యేసు ప్రభువు చెప్పెను (మత్త 8:11). పరలోక ప్రయాణములో ముందుకు సాగుటకు తాను ప్రోత్సహిం చిన వారిని పరలోకంలో కలసికొనుట ఆనందమును, అతిశయమునని పౌలు చెప్పాడు (1 థెస్స 2:19-20). దీనిని బట్టి పరలోకంలో ఒకరినొకరు గుర్తుపట్ట గలము అని గ్రహింపగుచున్నది.

ఇన్ని గొప్ప ఆశీర్వాదములు మన యెదుట ఉన్నవి గనుక, ఆ ఘనమైన గమ్యమును చేరుటకు మనం మరింత ఆసక్తి కలిగి కృషి చేయాలి.

**వేయిన్ జేక్సన్**



# From Saul to Paul

**Angela Chapman**

They laid the clothes at the feet of a young man named Saul
Who leter became the apostle Paul
Preaching the Gospel to all.

Stuck in a sinful abode
Then he was blinded on the Damascus road
Of him, Jesus took hold.

Without sight, food, water
For three days he praed
In the city of Damascus he stayed
Until someone should show him the way.

Ananias to him came
Saul would never be the same
He would have a brand-new name.

"Saul, why do you wait?
It may then be too late.

Don't let hell be your fate.

Arise! Be baptized!
Have salvation realized
And reach for the Heavenly prize."

Saul washed his sins away
Salvaion he did not delay
Jesus he would never betray

He defended the way
From the Lord he didn't stray
He was faithful from day to day

From Saul to Paul
He exhorted others to obey the gospel call
He gave Jesus his all.

# GOSPEL PREACHING ON TELEVISION & RADIO

Telugu : Subhavartha Channel Sunday 6.00 p.m
NIREEKSHANA Channel every Tuesday 3:00 p.m
and every Wednesday at 7:30 a.m.
Aradhana Channel every Saturday 6:30 a.m.
Kanthi Channel : Everyday at 6:30 a.m. & 3:30 p.m.
YouTube & Facebook : 24 hrs. daily
click on: Satyavani Church of Christ
Speakers : Ricky, Ronnie & Joshua Gootam

Hindi : Shubhasandesh Channel Sunday & Tuesday 7.00-7.30 pm
Every Friday night 8:00 to 8:30 p.m.
Speakers : Francis, Vinay, & Sunny David
P.O. Box. 3815, New Delhi - 110049

Malayalam : Jai Hind Channel Saturday 6.00-6.30 a.m
Speaker : P.K. Varghese

Tamil : Tamilan T.V. Tuesday 9.30 - 9.45 p.m
Sunday 6.45 - 7.00 p.m.
Holy Cross T.V. Sunday 6.30-6.45 a.m (Only in Puducherry)
King of Glory T.V. Sunday 6.15 - 6.30 a.m (in Tirunelveli Dist)
Speakers : Philemon & Kingsley
Nambikkal T.V. Tuesday 6:30 - 7.00 a.m, Friday 7.30 - 8 a.m.
Speaker : Rajanayagam
Nambikkal T.V. Saturday 8.00 - 8:30 p.m.
Joy TV Wednesday 6:00 - 6.30 p.m.
Heaven TV Sunday 6:30 - 7:00 p.m.
Speaker : Arjunan

**TAMIL RADIO PROGRAMS FROM SRI LANKA RADIO**
Sunday to Wednesday 5.30 - 5.45 p.m.
Speakers : Douglas & P.R. Swamy
Saturday 5.30 - 5.45 p.m., speakers : Arjunan

Please write to these addresses for
Bible correspondence courses, Magzines,
and other Christian Literature in your language.

All of these Programmes are sponsored
by
**CHURCH OF CHRIST**